


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 298 | కర్నూలు | ఆదివారం, 10 మార్చి 2024 | పేజీలు 08 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



# సహకార విలువలతోనే.. సంఘాల మనుగడ

## సీనియర్ సహకార వేత్త మానం ఆంజనేయులు

**విజయవాడ, మార్చి 9(శ్రీచక్ర):** సహకార విలువలతోనే సంఘాల మనుగడ సాగిస్తాయి. నిజాయితీ, నిబద్ధత, కోఆపరేటివ్ ప్రిన్సిపల్స్ మీద నమ్మకం విశాఖపట్నం కోపరేటివ్ బ్యాంకును ఈరోజు అగ్రస్థానంలో నిలవడానికి ప్రధాన కారణాలని మాజీ శాసనసభ్యులు సీనియర్ సహకార వేత్త మానం ఆంజనేయులు ఉద్ఘాటించారు. విభిన్న రాజకీయ దృక్పథాలు కలిగిన పాలకవర్గంలోని సభ్యులు రాజకీయాల అతీతంగా సమిష్టిగా ముందుకు వెళ్లడం బ్యాంకు ప్రారంభం నుంచి వస్తున్న ప్రత్యేక విధానమని, బ్యాంకు పురోభివృద్ధిలో ఇది కీలకమైన అంశం ఆయన స్పష్టం చేశారు.

2




## ఐదు రోజుల్లో మోగనున్న సాధారణ ఎన్నికల నగారా



**న్యూఢిల్లీ, మార్చి 9(శ్రీచక్ర):**

ఈనెల 15న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించనున్న కేంద్ర ఎన్నికల సంఘం. లోక్‌సభతో పాటు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించనున్న ఈసీ. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో పర్యటించిన కేంద్ర ఎన్నికల సంఘం. ఈనెల 11న ఎన్నికల పరిశీలకులతో సమావేశం కానున్న కేంద్ర ఎన్నికల సంఘం. ఈనెల 12, 13 తేదీల్లో జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించనున్న కేంద్ర ఎన్నికల సంఘం. 14న పూర్తిస్థాయిలో మరోసారి ఎన్నికల సన్నద్ధతపై సమీక్షించి 15న షెడ్యూల్ ప్రకటించనున్న కేంద్ర ఎన్నికల సంఘం.

# ఎన్‌డిఎలోకి టిడిపి, జనసేన

- మూడు పార్టీల మధ్య పొత్తులు ఖరారు
- త్వరలోనే అధికారిక ప్రకటన
- అమిత్‌షాతో సుదీర్ఘంగా చర్చించిన చంద్రబాబు
- భేటీలో పాల్గొన్న జనసేనాని పవన్ కళ్యాణ్

**న్యూఢిల్లీ,మార్చి9(శ్రీచక్ర):**

ఎన్‌డిఎలోకి తెలుగుదేశం పార్టీ చేరిక దాదాపు ఖరారు అయ్యింది. ఈ విషయంపై త్వరలోనే ఓ ప్రకటన రానుంది. అమిత్‌షాతో టిడిపి, జసనేన నేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ భేటీ అయ్యాక మార్గం సుగమం అయ్యింది. నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ (ఎన్డీఏ) కూటమిలో చేరాలని చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌ను అమిత్ షా ఆహ్వానించారు. అందుకు ఇద్దరు నేతలు అంగీకరించా రని తెలుస్తోంది. త్వరలో జరిగే ఎన్డీఏ భేటీకి తెలుగుదేశం పార్టీ హాజరయ్యే అవకాశం ఉంది.ఈ క్రమంలో వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీతో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కలసి పోటీ చేయనున్నాయి. ఈ మూడు పార్టీల మధ్య పోటీచేసే సీట్ల లెక్క తేలింది. బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో చంద్రబాబు నాయుడు , పవన్ కల్యాణ్ శనివారం నాడు చర్చలు జరిపారు. 50 నిమిషాల పాటు జరిపిన సమావేశంలో సీట్ల సర్దుబాటుపై స్పష్టత వచ్చినట్టు విశ్వసనీయ సమాచారం. రాష్ట్ర, దేశ ప్రయోజనాల కోసం కలిసి పని చేయాలని ముగ్గురు నేతలు నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 175 అసెంబ్లీ, 25 లోక్ సభ స్థానాలు ఉన్నాయి. లోక్ సభ ఎన్నికలపై బీజేపీ దృష్టిసారించింది. ఎక్కువ సీట్లు అడగడంతో చర్చలు సుధీర్ఘంగా కొనసాగాయి. బీజేపీ, జనసేనకు 30 అసెంబ్లీ సీట్లు ఇచ్చేందుకు తెలుగుదేశం పార్టీ అంగీకరించినట్టు వార్తలు వస్తున్నాయి. 145 అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయనుంది. 25 లోక్ సభ స్థానాల్లో 8 సీట్లను బీజేపీ, జనసేనలకు ఇచ్చేందుకు టీడీపీ ప్రాథమికంగా అంగీకరించింది. 8 సీట్లలో బీజేపీ ఆరు చోట్ల బరిలోకి దిగే అవకాశం ఉంది. అసెంబ్లీ గురించి బీజేపీ అంతగా పట్టించు కోవడం లేదు. లోక్ సభ సీట్లపై మాత్రం దృష్టిసారించింది. ఎంపీ టికెట్లు ఎక్కువ కావాలని అమిత్ షా కోరారని వార్తలు వచ్చాయి. ఆంధప్రదేశ్ అసెంబ్లీ, లోక్ సభ సీట్లకు సంబంధించి అధికార ప్రకటన రావాల్సి ఉంది. నేషనల్ డెమెక్రటిక్ అలయెన్స్ లోకి టీడీపీ చేరిక ప్రకటన ఏ క్షణమైనా రానుంది.





## ఓటమి భయంతోనే దస్తగిరి కుటుంబంపై దాడి

- టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి,మార్చి9(శ్రీచక్ర):**

ఓటమి భయంతోనే దస్తగిరి కుటుంబంపై జగన్ రౌడీలు దాడికి పాల్పడ్డారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బాబాయి బాత్రూం మర్డర్ కేసు మిస్టరీ వీడుతుందనే బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. దాడులు, దౌర్జన్యాలతో ప్రజాభిప్రాయాన్ని మార్చలేరని జగన్ తెలుసుకోవాలన్నారు. వివేకా హత్య కేసులో అప్రూవర్ షేక్ దస్తగిరి తండ్రి షేక్ హాజీవలిపై వైసీపీ రౌడీల దాడి దుర్మార్గమని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.ఒకవైపు చె÷-లలెల్లు, మరోవైపు వివేకా హత్యలో నిందితుడు దస్తగిరి వాస్తవాలు బహిర్గతం చేస్తారనే భయంతో జగన్ రెడ్డి నిద్రలేని రాత్రులు గడుపుతున్నాడన్నారు. పులివెందులో జగన్ రెడ్డి అరాచకాలకు, అకృత్యాలకు కాలం చెల్లిందన్నారు. వైఎస్ ఫ్యామిలీ నాలుగైదు దశాబ్దాలుగా పులివెందులను శాసించారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఇప్పుడు వివేకా హత్య కేసులో జగన్ రెడ్డి ముసుగు తొలగిపోవడంతో పులివెందుల ప్రజలే తిరుగుబాటుకు సిద్ధమయ్యారన్నారు. ఆ ఫ్రస్టేషన్లో దాడులకు తెగబడుతున్నాడన్నారు. కేసులు, దాడులు, దౌర్జన్యాలతో భయపెట్టి కాలం నెట్టుకు రావాలని చూస్తున్నారన్నారు. వివేకా హత్యకు గొడ్డలి అందించిన చేయి ఎవరిదో దస్తగిరి రెండు రోజుల క్రితం బయటపెట్టాడని అచ్చెన్నాయుడు తెలిపారు. జగన్ రెడ్డి హత్యా రాజకీయాలకు, దాడులు, దౌర్జన్యాలకు కాలం చెల్లిందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఇంకా నీ నియంతృత్వ పోకడలు, ఫ్యాక్షన్ వ్యవహారం చెల్లదన్నారు. దస్తగిరి తండ్రిపై దాడి చేయడంతోనే పులివెందులలో జగన్ రెడ్డి ఓటమి ఖరారైపోయిందన్నారు. తక్షణమే దాడి చేసిన వారిని అరెస్టు చేయాలన్నారు. దస్తగిరి కుటుంబానికి కేంద్ర బలగాలతో భద్రత కల్పించాలని అచ్చెన్నాయుడు కోరారు.

# మళ్లీ జగన్‌దే అధికారం

- సింగిల్‌గా పోటీచేసి అధికారంలోకి వస్తాం
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**అనంతపురం,మార్చి9(శ్రీచక్ర):**

ఈ ఎన్నికల్లో సింగిల్ గా పోటీ చేసి, అత్యధిక స్థానాలు సాధిస్తామని రీజనల్ కోఆర్డినేటర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. నలభై రోజుల్లో ఎన్నికలు రాబోతున్నాయని తెలిపారు. కులమతాలు, పార్టీలు చూడకుండా సీఎం జగన్ పేదరికాన్ని కొలమానంగా తీసుకుని పథకాలు అమలు చేశారని అన్నారు. గతంలో లాగా జన్మభూమి కమిటీలు పెట్టీ ప్రజలను దోచుకున్న పరిస్థితి లేదని మంత్రి పెద్దిరెడ్డి పేర్కొన్నారు. గతంలో ఎప్పుడైనా ఇలాంటి అభివఅద్ధి జరిగిందా.. అని ప్రశ్నించారు. ఇక్కడ టీడీపీ నుండి పోటీ చేస్తున్న వ్యక్తి టీడీపీ హయాంలో ఏమి అభివృద్ధి చేశారని విమర్శించారు. చంద్రబాబు రాజకీయ వికలాంగుడు, అందుకే వివిధ పార్టీలను ఊదక్టటెలు లాగా తెచ్చుకుంటున్నారని దుయ్యబట్టారు. చంద్రబాబు 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉండి, ఒక్క పథకమైన గుర్తుపెట్టుకునేలా చేయలేదని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండిపడ్డారు. సూపర్ సిక్స్ అనే పథకాలతో చంద్రబాబు మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని తెలిపారు. చంద్రబాబు హామీలు నెరవేర్చాలి అంటే అదనంగా రాష్ట్రానికి 2.5 లక్షల కోట్లు అవసరం అని అన్నారు. అది సాధ్యం కాదని, సీఎం వైఎస్ జగన్ గణాంకాలతో సహా అసెంబ్లీలో చూపించారని మంత్రి పెద్దిరెడ్డి పేర్కొన్నారు.



email: sreechakratelugu@gmail.com

శ్రీచక్ర



# సహకార విలువలతోనే సంఘాల మనుగడ

- సీనియర్ సహకార వేత్త మానం ఆంజనేయులు

**విజయవాడ, మార్చి 9(శ్రీచక్ర):**

సహకార విలువలతోనే సంఘాల మనుగడ సాగిస్తాయి. నిజాయితీ, నిబద్ధత, కోఆపరేటివ్ ప్రిన్సిపల్స్ మీద నమ్మకం విశాఖపట్నం కోపరేటివ్ బ్యాంకును ఈరోజు అగ్రస్థానంలో నిలవడానికి ప్రధాన కారణాలని మాజీ శాసనసభ్యులు సీనియర్ సహకార వేత్త మానం ఆంజనేయులు ఉద్ఘాటించారు. విభిన్న రాజకీయ దృక్పధాలు కలిగిన పాలకవర్గంలోని సభ్యులు రాజకీయాల అతీతంగా సమిష్టిగా ముందుకు వెళ్లడం బ్యాంకు ప్రారంభం నుంచి వస్తున్న ప్రత్యేక విధానమని, బ్యాంకు పురోభివృద్ధిలో ఇది కీలకమైన అంశం ఆయన స్పష్టం చేశారు. నిస్వార్ధంగా సేవలు అందించడం పాటు ఎక్కువ సమయాన్ని కేటాయించగలగటం అందరితో కలిసి పోవడం, సమిష్టి తత్వాన్ని అంగీకరించడం, బ్యాంకు డైరెక్టర్ల ఎంపికలో ప్రధాన అంశాలని ఆయన తెలిపారు. తాను చైర్మన్‌గా ఎన్నికైనప్పటి నుంచి గత 40 ఏళ్లుగా పోటీ లేకుండా ఏకగ్రీవంగా బ్యాంక్ కార్యవర్గం ఎన్నికవ్వడడానికి బ్యాంకు అనుసరిస్తున్న విధానమే కారణమన్నారు. విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గా రాఘవేంద్రరావు సమర్ధవంతమైన నాయకత్వం, నిజాయితీ, నిబద్ధత బ్యాంకును గుజరాత్, మహారాష్ట్ర బ్యాంకుల తర్వాత దేశంలోనే అగ్రగామి బ్యాంకుగా నిలిపడమే గాకుండా ప్రతిష్టాత్మకంగా జరిగిన నాఫ్కబ్ డైరెక్టర్ ఎన్నికల్లో రాఘవేంద్రరావు డైరెక్టర్ గా గెలిపించిదని ప్రశంసంచారు. నాఫ్కబ్ డైరెక్టర్ గా రాఘవేంద్రరావు ఎన్నికైన సందర్భంగా శనివారం విజయవాడ మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో బ్యాంక్ బ్యాంకు సిబ్బంది బ్యాంక్ పాలకవర్గం, సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బ్యాంకు డైరెక్టర్ సత్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిగిన జరిగిన అభినందన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మానం ఆంజనేయులు మాట్లాడుతూ సహకారంగంలో గత 30 ఏళ్లుగా విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ నాఫ్కబ్ లోనూ, బయటా కూడా ప్రత్యేక పాత్ర పోషిస్తూ వచ్చిందన్నారు. ఇదే వరుసలో రాఘవేంద్రరావు నాఫ్కబ్ డైరెక్టర్ బాధ్యతల్లో మరింతగా రాణిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. సన్మాన గ్రహీత కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్, నాఫ్కబ్ డైరెక్టర్ చలసాని రాఘవేంద్రరావు మాట్లాడుతూ ఈ సంస్థ అభివృద్ధి వెనుక అనేకమంది సమష్టి కృషి ఉందన్నారు. నేనూ, పెద్దలు ఆంజనేయులు ఈ సంస్థను నడిపిస్తున్నారనే అభిప్రాయం సరైంది కాదన్నారు. పాలకవర్గం ఐక్యంగా



పనిచేయడం ఇక్కడ ప్రధానమైన విషయం అని చెప్పారు. 'ఈ పాలకవర్గం మంచిగా నడుపుతోంది. మన ప్రాంతానికి, ప్రజలకు ఈ బ్యాంక్ ఎంతో ఉపయోగకరం, మన ప్రాంతం, మన రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే అతి పెద్ద బ్యాంకు గా నిలిచి సామాన్య ప్రజలకు నిరంతరం సేవలందించడంలో కృషి చేస్తోంది' అనే బలమైన అభిప్రాయం గత 40 ఏళ్లుగా పాలకవర్గం ఏకగ్రీవం ఎన్నికవడానికి కారణం అని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు సభ్యత్వం లక్షకు చేరాలని షేర్ క్యాపిటల్ రూ.350 కోట్లుగా లక్ష్యంగా నిర్దేశించుకోగా ఆ లక్ష్యం ఒక నెల ముందుగానే నెరవేరింది తెలిపారు. బ్యాంకు పై ప్రజలకున్న విశ్వాసానికి ఇది నిదర్శనం అన్నారు. సహకార సంస్థల లక్ష్యం వ్యాపారం చేయడమే కాదు, లాభాలను సంపాదించడమే కాదు, ఆ లాభాలను సభ్యులకు డివిడెంట్ రూపంలో చెల్లించడం, సిబ్బందికి మెరుగైన జీవన పరిస్థితులు కల్పించడానికి సంస్థ మూలాలను పటిష్టం చేయడం లక్ష్యంగా విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంకు పని చేస్తుందని స్పష్టం చేశారు. నాఫ్కబ్ డైరెక్టర్‌గా అందరి సహకారంతో నా బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తానని అన్నారు. ఎంతో అభిమానంతో తనను సత్కరించిన సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సభలో తిరుపతి, విజయవాడ, హైదరాబాదు నుంచి వచ్చిన సిబ్బంది రాఘవేంద్రరావుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎన్. కామరాజు, డైరెక్టర్లు ఎం.రాఘవరావు, కోటేశ్వరరావు, జి. జనార్ధనరావు, పి.వి. రామారావు సి.హెచ్. కృష్ణమోహన్ పాల్గొన్నారు.

## ఎస్. జె. డబ్ల్యూ.హెచ్.ఆర్. సి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం విజయవంతం



**మియాపూర్, మార్చి 9(శ్రీచక్ర):**

సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ఛైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ గారి ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా శేర్లింగంపల్లి నియోజక వర్గం న్యూ హాఫీజ్ పేట్ ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి హైదరాబాద్ ప్రెసిడెంట్ ఎండీ బషీర్ ఉద్దీన్, ఎండి నసీరుద్దీన్, మొహమ్మద్ రహీం, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, ఎండి చాంద్ పాషా, సయ్యద్ నవాజ్, మొహమ్మద్ ఫహీముద్దీన్, షేక్ రషీద్ సిబ్బంది అందరూ కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి ఉజ్మా షాకీర్ టిపిసిసి జనరల్ సెక్రటరీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండి విజయం సాధించాలన్నారు. అలాగే హైదరాబాద్ చైర్మన్ మొహమ్మద్ బషీరుద్దీన్ మాట్లాడుతూ ఈరోజు మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధిస్తున్నారని చెప్పారు. మహిళలకు భూమాతకు ఉన్నంత ఓర్పు, సహనం ఉంటాయని శాస్త్రలు చెప్తున్నాయని వారు పేర్కొన్నారు. మహిళలకు, ఓర్పు, సహనం, నిబద్ధత, నిజాయితీ ఉన్నప్పుడు వారి కుటుంబాలు, సమాజం కూడా చాలా అందంగా ఉంటుందని తెలిపారు. ఈరోజు ఆఫీస్ పేటలోని ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ప్రతినిధులు, సమాజ సేవ చేస్తున్న కొందరు సామాజిక సేవకులు ఉత్తమ, ఆదర్శ మహిళలను సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఉజ్మా షాకీర్ గారిని కూడా సత్కరించి బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమం సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ ఫర్ కౌన్సిల్ ఆధ్వర్యంలో విజయవంతంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం, న్యూ హఫీజ్ పేట్ సభ్యులు ఘనంగా నిర్వహించారు.

## ఎస్. జె. డబ్ల్యూ.హెచ్.ఆర్. సి నిజామాబాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



**నిజామాబాద్, మార్చి 9(శ్రీచక్ర):**

సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ఛైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్.జె.డబ్ల్యూ. హెచ్. ఆర్.సి. నిజామాబాద్ జిల్లా ప్రెసిడెంట్ ఎం. దత్తద్రి గౌడ్, ఛైర్మెన్ డా. బి. సుధాకర్, అబ్జర్వేషన్ కమిటీ ఛైర్మెన్ బాజిరెడ్డి ప్రశాంత్, సిబ్బంది అందరూ కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేషనల్ జనరల్ సెక్రటరీ మామిడాల మనోహర్, సౌత్ ఇండియా ఛైర్మన్ డా. జి హన్మ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు, ఓర్పు, సహనం, నిబద్ధత, నిజాయితీ ఉన్నప్పుడు వారి కుటుంబాలు, సమాజం కూడా చాలా అందంగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుత సమాజంలో కొంతమంది చట్టాలను అనుకూలంగా మార్చుకొని భర్తలపైన తప్పుడు కేసులు పెట్టి మానసిక వేదనకు గురి చేస్తున్నట్టు పిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి సంఘటనలు జరగకుండా కుటుంబాలను రోడ్ల పైకి లాగకుండా ప్రతి మహిళ ఉన్నంతంగా సమ సమాజ స్థాపనకు కృషి చేయాలనీ, బిడ్డల భవిష్యత్తు, కుటుంబం బాధ్యత, సమాజంలో విలువలు కాపాడుకుంటూ అన్నీ రంగాల్లో ముందుకు వెళుతున్న ఆదర్శ మహిళా మూర్తులకు కృతజ్ఞతలు తెలుపుతూన్నామని వారు పేర్కొన్నారు. అనంతరం మహిమ ఫౌండేషన్ ఛైర్మెన్ మాలతి, మహిళా ఎస్సై రాజశ్రీ, రిటైర్డ్ టీచర్ ప్రేమలత, సోషల్ వర్కర్ ఏకే. లత, ప్రముఖ వైద్యులు భూ లక్ష్మి, న్యాయవాది అంజలి నాగనాథ్ లాంటి ఆదర్శ మహిళలను సత్కరించి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ ఫర్ కౌన్సిల్ ప్రతినిధులు మాలెపు నారాయణ, చింతల పురుషోత్తం దాస్, గంగసారం చంద్రకాంత్ రెడ్డి, ఏనుగు మహేందర్ రెడ్డి, తోట సాయికుమార్ తదితరులు పాల్గొని ఘనంగా నిర్వహించారు.

## రామేశ్వరం పేలుడు కేసు

**బెంగళూరు,మార్చి9(శ్రీచక్ర):**

సంచలనం సృష్టించిన బెంగళూరు రామేశ్వరం కేఫ్ బ్లాస్ట్ కేసులో నిందితుడి కొత్త ఫోటోలను దర్యాప్తు సంస్థ నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఎన్ఐఏ శనివారంనాడు విడుదల చేసింది. మార్చి 1న జరిగిన ఈ పేలుడులో సుమారు 10 మంది గాయపడ్డారు. 3వ తేదీన కేసు దర్యాప్తును ఎన్ఐఏ చేపట్టింది. కేఫ్‌లో పేలుడు జరిగిన సుమారు ఒక గంటకు నిందితుడు ఒక బస్సు ఎక్కుతుండటం సీసీటీవీ ఫుటేజ్‌లో గుర్తించారు. టైమ్‌స్టాంప్ మధ్యాహ్నం 2.03 గంటలుగా వీడియోలో ఉండగా, 12.56 గంటలకు కేఫ్‌లో పేలుడు జరిగింది. అనుమానితుడు టీ-షర్ట్, టోపీ, ఫేస్ మాస్క్ వేసుకుని కనిపించాడు. కాగా, అదే రోజుమరో ఫుటేజిలో రాత్రి 9 గంటల ప్రాంతంలో ఒక బస్సు స్టేషన్ లోపల అతను తిరుగుతున్నట్టుగా ఉంది. అనుమానితుడికి సంబంధించి సమాచారం తమకు తెలియజేస్తే రూ.10 లక్షలు రివార్డుగా ఇస్తామని కూడా ఎన్ఐఏ ప్రకటించింది. సమాచారం ఇచ్చిన వ్యక్తి పేరును గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చింది. కేసు విచారణలో ఎన్ఐఏకు బెంగళూరు పోలీస్ సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ సహకారం అందిస్తోంది. విచారణలో భాగంగా బళ్లారి జిల్లాలోని కౌల్ బజార్‌లో ఒక బట్టల వ్యాపారిని, నిషేధిత పాపుల్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ)కు చెందిన మరో వ్యక్తిని ఎన్ఐఏ టీమ్ ఇంతవరకూ అరెస్టు చేసింది.

## ఫార్మ్ కంపెనీల వ్యర్థాలతో మత్స్యకారులకు నష్టం

- వాటికి పర్యావరణ అనుమతులు రద్దు చేయాలి
- సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్

**విజయవాడ,మార్చి9(శ్రీచక్ర):**

కాకినాడ జిల్లాలో లైపెజ్ ఫార్మా, అరబిందో ఫార్మా కంపెనీలు సముద్రంలోకి వేసే వ్యర్థ పదార్థాల పైప్ లైన్ వల్ల మత్స్య సంపదకు నష్టం వాటిల్లుతున్నందున ఆ ఫార్మా కంపెనీల పర్యావరణ అనుమతులు రద్దు చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. మత్స్యకారుల న్యాయమైన కోర్కెలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కొనపాపపేట మత్స్యకారులు నిర్వహిస్తున్న ఆందోళనకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ÷ాకినాడ జిల్లా, యూ.కొత్తపల్లి మండలం, కొనపాపపేట మత్స్యకార గ్రామస్తులు కొన్ని నెలలుగా ఆందోళన నిర్వహిస్తున్నారని తెలిపారు. మత్స్యకారులు పలు దఫాలుగా నిర్వహించిన ఆందోళనవల్ల అధికారులు రెండు సార్లు చర్చలకి పిలిచి ఏమీ తేల్చలేదన్నారు. స్థానిక వైసీపి ఎమ్మెల్యే నష్ట పరిహారం ఇప్పిస్తానని మత్స్యకారులకు వాగ్దానం చేసి, మాట మార్చాడని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడంతో మత్స్య కారులు తమ బోట్లకు తామే నిప్పు పెట్టుకుని నిరసన తెలిపారని వెల్లడించారు. నిన్న చర్చలని ప్రకటించిన అధికారులు మరోసారి వాయిదా వేసి మత్స్యకారులను పదే పదే మోసగించడం పరిపాటిగా మారిందని ఆగ్రహించారు. కాకినాడ జిల్లాలో రిలయన్స్, ఓఎన్‌జిసి సంస్థలు వేసిన పైప్ లైన్‌ల వల్ల మత్స్య కారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. డెక్కన్ కంపెనీ వదిలే వ్యర్థాలు వల్ల చేపలు వాసన వచ్చి ధరలు రావడం లేదని మత్స్యకారులు వాపోతున్నారని తెలిపారు. కాబట్టి మత్స్య కారులు డిమాండ్ చేస్తున్న విధంగా రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్, పొల్యూషన్ బోర్డు అధికారులు, మత్స్య శాఖ అధికారులు, లైపెజ్ ఫార్మా, అరబిందో ఫార్మా కంపెనీల పర్యావరణ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వ్యర్థాలు నేరుగా సముద్రంలోకి వదల కుండా పైపు లైన్ పనులు నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులతో చర్చించి వారి న్యాయమైన డిమాండ్ పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.

## వచ్చే ఎన్నికల్లో వర్గపోరు కాదు..కులపోరు

- విజయసాయి సంచలన ట్వీట్

**అమరావతి,మార్చి9(శ్రీచక్ర) :**

సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతోన్న సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలు కాకరేపుతున్నాయి.. టీడీపీ-జనసేన-బీజేపీ పొత్తులో ఎన్నికలకు వెళ్తుండగా.. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరోసారి సింగిల్‌గానే పోటీకి సిద్ధమైంది.. ఇక, కాంగ్రెస్, కమ్యూనిస్టుల వ్యవహారం తేలాల్చి ఉంది.. అయితే, రాష్ట్రంలో తాజాగా పొత్తులపై సోషల్ మీడియా వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వి. విజయసాయిరెడ్డి.. ఇప్పటికే మూడు పార్టీల పొత్తుపై సెటైర్లు వేసిన ఆయన.. ఇప్పుడు 'ఏపీ 2024 అసెంబ్లీ ఎన్నికలు వర్గ పోరు కాదు కుల పోరు! ' అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. 'వికేంద్రీకరణ, రాష్ట్ర సమగ్రాభివృద్ధి, పేద, బలహీనవర్గాల కలలను సాకారం చేసుకునేంత వరకు అండగా ఉండాలని కోరుకునే సీఎం వైఎస్ జగన్ పై.. అధికారాన్ని కేంద్రీకరించి నిలబెట్టుకోవాలనుకునే ధనవంతుల మధ్య పోటీ' అంటూ విపక్షాల పేర్లు ప్రస్తావించకుండానే సెటైర్లు వేస్తూ ట్వీట్ చేశారు. ఇక, 2014-19 మధ్య కాలంలో ఏపీ చూసిన మోసం, అబద్ధాలు, అమలు చేయని వాగ్దానాలన్నింటికీ భిన్నంగా ఈ కూటమి ఎలా ఉంటుంది? అంటూ విజయసాయిరెడ్డి ప్రశ్నించిన విషయం విదితమే..

## బీజేపీతో పొత్తులు కుదిరాయి

- టిడిపి నేత కనకమేడల రవీంద్రకుమార్

**న్యూఢిల్లీ,మార్చి9(శ్రీచక్ర):**

బీజేపీతో పొత్తులు కుదిరాయని టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ ప్రకటించారు. మూడు పార్టీలు కలిసి పోటీ చేస్తాయన్నారు. అన్ని పార్టీలు బలాబలాలను బట్టి పోటీ చేస్తాయన్నారు. సీట్ల సంఖ్యపై అధికారిక ప్రకటన కాసేపట్లో వస్తుందన్నారు. పొత్తుల వల్ల కొంత మంది సీట్లు కోల్పోతున్నందు వల్ల నేతల్లో అసంతృప్తి పెరుగుతన్నా.. రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి ముందుకు వెళ్తున్నామన్నారు. ఏపీలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్నదే మూడు పార్టీలో లక్ష్యం అన్నారు. ఉదయం పదకొండు గంటల సమయంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అమిత్ షాతో సమావేశం అయ్యారు. సుమారు 50 నిమిషాల పాటు ఏపీ రాజకీయాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై ప్రధానంగా చర్చ కొనసాగింది. ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య అవగాహన కుదిరిన తర్వాత అలాగే ఎన్డీఏలోకి టీడీపీని బీజేపీ ఆహ్వానించింది.. ఈ నెల 14వ తేదిన జరిగే ఎన్డీఏ సమావేశానికి చంద్రబాబును హాజరుకావాల్సిందిగా అమిత్ షా కోరారు. నేషనల్ డెమెక్రటిక్ అలయెన్స్ లోకి టీడీపీ చేరిక ప్రకటన ఏ క్షణమైనా రానుంది. రెండు విడతలుగా ఢిల్లీలో జరిగిన చర్చల్లో ఈ అంశంపై స్పష్టత వచ్చింది. టీడీపీ పదిహేడు పార్లమెంట్ స్థానాల్లో , బీజేపీ ఆరు స్థానాల్లో, జనసేన రెండు లోక్ సభ స్థానాల్లో పోటీ చేయనున్నారు. జనసేన రెండు స్థానాలు కాకినాడ, మచిలీపట్నంగా ఖరారయ్యాయి. రాజంపేట, ఏలూరు, అనకాపల్లి, రాజమండ్రి, అరకు, హిందూపురం నియోజకవర్గాల్లో భారతీయ జనతా పార్టీ పోటీ చేయనుంది. మిగిలిన నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ తరపున అభ్యర్థులు బరిలో ఉంటారు. ఇక అసెంబ్లీ స్థానాల్లోనూ లెక్క కుదిరింది. బీజేపీ, జనసేనకు కలిసి 30 నియోజకవర్గాలు కేటాయించారు. ఇందులో ఇరవై నాలుగు జనసేన, ఆరు బీజేపీ స్థానాల్లో పోటీ చేస్తుంది. ఆ ఆరు నియోజకవర్గాలు ఏమిటేమిటి అన్నదానిపై రాష్ట్ర స్థాయిలో చర్చించి ఖరారు చేసుకుంటారు. బీజేపీ పెద్దలతో చర్చల తర్వాత పవన్ కల్యాణ్, చంద్రబాబునాయుడు అమరావతి బయలుదేరి వెళ్లినట్లుగా తెలుస్తోంది. రెండు రోజుల్లో వారు పూర్తి స్థాయిలో ఎన్నికల ప్రచారంలోకి దిగనున్నారు. పొత్తుల్లో పోటీ చేయాల్సిన స్థానాలపై అధికారిక ప్రకటన వచ్చిన తర్వా.. మిగిలిన చోట్ల అభ్యర్థులను ఖరారు చేసే అవకాశాలు ఉన్నాయి. ఇప్పిటకే అన్ని స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేశారు. అయితే.. బీజేపీతో పొత్తుల కారణంగానే వాటిని పెండింగ్ లో పెట్టారు. స్థానాలు ఖరారైన తర్వాత ... అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది.. మరో మూడు, నాలుగు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది.

## అలరకులోయలో ఘోర ప్రమాదం

- రెండు బైకులు ఢీ: నలుగురుమృతి

**అల్లూరి జిల్లా,మార్చి9(శ్రీచక్ర):**

అరకులోయలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అరకులోయ మండలం గన్నెల రహదారిలో మాదల పంచాయతీ నంది వలస గ్రామం వద్ద బైక్‌లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. అరకులోయ-లోతేరు రహదారిలో గల నందివలస గ్రామంలో శుక్రవారం రాత్రి జాతర జరుగుతోంది. ఆ జాతరకు వెళ్లి వస్తున్న రెండు బైక్‌లను అరకులోయ నుంచి వెళుతున్న బైక్ దమ్మగుడి సమీపంలో ఢీకొంది. ఈ ప్రమాదంలో నాలుగేళ్ల బాలుడు సహా నలుగురు మృతి చెందగా.. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. చినలబుడు ప్రాంతానికి చెందిన బురిడీ హరి (17), గొల్లూరి అమలాకాంత్ (13) లోతేరు ప్రాంతానికి చెందిన త్రినాధ్ (32 ), భార్గవ్ (4)లు ప్రమాదంలో మృతి చెందారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# సమస్యల వలయంలో చిన్నతుంబళం





**పెద్దకడబూరు, మార్చి 09 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో గ్రామ సర్పంచ్ బసమ్మ పూర్తిగా విఫలమైందని గ్రామస్తులు శనివారం ఆరోపించారు. గ్రామంలో ప్రధాన సమస్యలైన పారిశుద్ధ్యం, తాగునీరు సరఫరాపై ఏ మాత్రం దృష్టి సారించడం లేదన్నారు. తాగునీటి బోరులకు కనీసం మరమ్మతులు కూడా చేయకుండా ఎక్కడి సమస్యలను అక్కడే వదలి వేశారన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోని గ్రామ సర్పంచ్ అవసరమా అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా గ్రామ సర్పంచ్ స్పందించి ఈనెల 14న జరగనున్న శ్రీ గంగాభవాని రథోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలోని డ్రైనేజీలలో పూడిక తీసి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, వీధి దీపాలు, తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే వేసవి కాలం సమీపిస్తుందని అధికారులు గ్రామ ప్రజల ఆరోగ్య సమస్యల మీద దృష్టి సారించాలని లేనిపక్షంలో గ్రామ సమస్యలపై కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

## టీజీ భరత్ ఆధ్వర్యంలో టిడిపిలోకి భారీగా చేరికలు



**కర్నూలు, మార్చి 9(శ్రీచక్ర):**

కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ ఆధ్వర్యంలో పార్టీలోకి చేరికలు జరిగాయి. శనివారం 22వ వార్డుకు చెందిన హమీద్ వైసీపీని వీడి టి.జి భరత్ సమక్షంలో పార్టీలో చేరారు. టి.జి భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నగరంలోని పలు ప్రాంతాల్లో వైసీపీకి చెందిన నరేష్, వెంకటస్వామి, నాగరాజు, కుమార్‌లు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ ఈ వార్డులో 25 శాతం మాత్రమే పోలింగ్ జరగడం దురదృష్టకరమన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి ఓటు వేసేలా కృషి చేయాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ గెలిస్తే ప్రజలందరికీ ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఇక కర్నూల్లో తాను తీసుకొచ్చిన సూపర్ 6 గ్యారెంటీల వల్ల నగరం రూపురేఖలు మారిపోతాయన్నారు. ప్రజలంతా తనకు ఓటు వేసి గెలిపించాలని భరత్ కోరారు. పార్టీలో చేరిన వారిలో దినకర్, అబ్దుల్ మజీద్, మద్దిలేటి, అక్బర్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ రజాక్, నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, తెలుగు యువత పార్లమెంటు అధ్యక్షుడు అబ్బాస్, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు ముంతాజ్, జనసేన ఇంచార్జి అర్షద్, రాయలసీమ ఎన్నికల కన్వీనర్ పవన్, సీనియర్ నాయకులు రామాంజనేయులు, బాబ్జి, నాయకులు, బూత్ ఇంచార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- కర్నూల్ పట్టణంలో కేంద్ర సాయుధ బలగాల తో పోలీసుల కవాతు
- జిల్లా ఎస్పీ కృష్ణకాంత్



**కర్నూలు, మార్చి 9(శ్రీచక్ర):**

ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి కర్నూల్ రెండవ పట్టణ పోలీసులు కర్నూల్ పట్టణంలో కవాతు నిర్వహించారని కర్నూల్ జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు-2024 దృష్టిలో ఉంచుకొని కర్నూల్ డి.ఎస్.పి కె విజయ శేఖర్, ట్రైన్ డిఎస్పి భావన, కర్నూల్ టూ టౌన్ సీఐ ఇంతియాజ్ భాషా ఆధ్వర్యంలో కర్నూల్ సబ్ డివిజన్ , కర్నూల్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి కొత్తపేట, కొండ రెడ్డి బురుజు, కోర్ట్ కాంప్లెక్స్, చిరంజీవి పార్క్, మున్సిపల్ ఆఫీస్, ప్రకాష్ నగర్ మీదుగా కవాతు నిర్వహించారు. కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పోలీసు అధికారులు కవాతు నిర్వహిస్తూ, పట్టణ ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, వారిలో ధైర్యాన్ని నింపే విధంగా ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారన్నారు. ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి 100 మంది కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా దానికి జిల్లా పోలీసు యంత్రాంగం సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఎస్పీ జి. కృష్ణ కాంత్ తెలిపారు.

## రమణీయంగా శివపార్వతుల రథోత్సవం





**పెద్దకడబూరు, మార్చి 09 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ మల్లికార్జునస్వామి ఆలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ భ్రమరాంబికాదేవి మల్లికార్జునస్వాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ పెద్దలు నరవ రమాకాంతరెడ్డి, నరవ విరూపాక్షిరెడ్డి, నరవ రాజశేఖర్ రెడ్డి, తిమ్మారెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాఘవరెడ్డి, రంగారెడ్డి, మురళీధర్ రెడ్డి, సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ భ్రమరాంబికాదేవి మల్లికార్జునస్వాముల రథోత్సవం అశేష భక్తవాహిణి నడుమ రమణీయంగా సాగింది. అంతకు ముందు ఆలయ అర్చకులు స్వాములవారికి జలాభిషేకం, పుష్పాలంకరణ, పంచామృతాభిషేకంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వాములవారి రథాన్ని సుందరంగా పుష్పాలంకరణతో తీర్చిదిద్దారు. సాయంత్రం శ్రీ మల్లికార్జునస్వామి ఆలయం నుండి ఉత్సవమూర్తులను మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా తెచ్చి స్వామివారి రథంపై ప్రతిష్ఠించారు. ఆలయ పెద్ద నరవ రమాకాంతరెడ్డి ఇంటి నుండి పూర్ణకుంభం బ్యాండు మేళాలతో, డ్రమ్స్ లతో ఊరేగింపుగా రథం వద్దకు తెచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివపార్వతుల రథోత్సవం అశేష భక్తవాహిణి నడుమ గ్రామ పురవీధుల గుండా కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, మాజీ ఎంపీపీ రఘురామ్, మాజీ వీఆర్వోలు రామలింగారెడ్డి, కృష్ణమూర్తి, టీడీపీ నాయకులు ఏసేపు, మల్లికార్జున, మీ సేవ ఆంజనేయులు, రెయిన్ బో హై స్కూల్ కరస్పాండెంట్ గోవిందరెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో చిరుత పులి మృతి

**గుర్తు తెలియని వాహనం ఢీ**



**పెద్దకడబూరు, మార్చి 09 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని హనుమాపురం గ్రామ శివారుల్లో శనివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీ కొని చిరుత పులి మృతి చెందింది. ఎమ్మిగనూరు మండలంలోని గుడేకల్ కొండలో నిప్పు పెట్టడంతో చిరుత పులి అక్కడి వచ్చి జాతీయ రహదారిని దాటుతుండగా అటువైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం బలంగా ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఉదయం గమనించిన హనుమాపురం గ్రామస్థులు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి వచ్చిన అటవీశాఖ అధికారులు చిరుత పులి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి పూడ్చి పెట్టారు.

## కేజీబీవీల్లో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోండి

**ప్రత్యేక అధికారిణి రుక్సానా పర్వీన్**



**పెద్దకడబూరు, మార్చి 09 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు గ్రామంలోని కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయంలో 6 , 11 తరగతులలో ప్రవేశాలకు ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు విద్యాలయం ప్రత్యేక అధికారిణి రుక్సానా పర్వీన్ శనివారం తెలిపారు. 2024 - 25 విద్యా సంవత్సరానికి దరఖాస్తులను ఈ నెల 12 నుంచి చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఏప్రిల్ 11 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, 7 , 8 , 9 తరగతుల్లో మిగిలిపోయిన సీట్ల కోసం కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అర్హులైన బాలికలు https://apkgbva.apcfss.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తులను ఆన్ లైన్ ద్వారా చేసుకోవాలని స్పష్టం చేశారు.

## ప్రశాంత ఎన్నికలే లక్ష్యం

- ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- పుచ్చకాయలమాడ గ్రామంలో కేంద్ర సాయుధ బలగాల తో పోలీసుల కవాతు
- జిల్లా ఎస్పీ కృష్ణకాంత్



**కర్నూలు, మార్చి 9(శ్రీచక్ర):**

ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పత్తికొండ యుపిస్ పోలీసులు పుచ్చకాయలమాడ గ్రామంలో కవాతు నిర్వహించారని కర్నూల్ జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు-2024 దృష్టిలో ఉంచుకొని పత్తికొండ డిఎస్పి శ్రీనివాసరెడ్డి మరియు పత్తికొండ సీఐ కె .మురళీమోహన్, ఎస్సై సి . వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పత్తికొండ సబ్ డివిజన్ , పత్తికొండ యుపిఎస్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పుచ్చకాయలమాడ గ్రామ%శీ% లో కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పోలీసు అధికారులు కవాతు నిర్వహిస్తూ, గ్రామ ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, వారిలో ధైర్యాన్ని నింపే విధంగా ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారన్నారు. ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడానికి ప్రధాన కారణం గ్రామాలలో ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి 100 మంది కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా దానికి జిల్లా పోలీసు యంత్రాంగం సహకారం ఎల్లవేళలా ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

## అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం

- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



**కల్లూరు, మార్చి 9(శ్రీచక్ర):**

గడివేములమండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు ముఖ్య అతిథిలుగా హాజరై పూజా కార్యక్రమాల ద్వారా ప్రారంభించిన పాణ్యం ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి. శనివారం మహాశివరాత్రి సందర్భంగా గడివేముల మండలంలోని శ్రీదుర్గా భోగేశ్వర స్వామి దేవస్థానం నందు నిర్వహించిన బండ లాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే. కొరటమద్ది గ్రామం నందు గ్రామసచివాలయం మరియు రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి. గడిగరేవుల గ్రామం విలేజ్ హెల్త్ క్లినిక్, రైతుభరోసా కేంద్రం మరియు సిసి రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని,ప్రారంభించిన ఎమ్మెల్యే. ఈకార్యక్రమాలలో గడివేముల మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వందల కోట్లు ఖర్చు చేస్తే అభివృద్ధి ఏది..? టీడీపీ అభ్యర్థి టీజీ భరత్

- చిత్తారి వీధిలో సమస్యలు మొరపెట్టుకున్న ప్రజలు


**కర్నూలు, మార్చి 9(శ్రీచక్ర):**





కర్నూలు నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు చేస్తే.. ప్రజలు సమస్యలతో ఎందుకు సతమతమవుతారని అధికార పార్టీ నేతలను కర్నూలు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ ప్రశ్నించారు. శనివారం నగరంలోని 5వ వార్డు చిత్తారి వీధిలో టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం ఆయన చేపట్టారు. వార్డుకు వచ్చిన టీజీ భరత్‌కు ప్రజలు వారి సమస్యలు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ.. ఐదేళ్లపాటు అధికారంలో ఉన్న నాయకులు అభివృద్ధి ఏం చేయలేదన్నారు. సరైన నాయకుడు పాలకుడిగా లేకపోతే ఇలాంటి ఇబ్బందులే ఉంటాయన్నారు. పదేళ్లుగా తమ కుటుంబం అధికారంలో లేకపోయినా ప్రజలకు సేవ చేస్తునే ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. రాబోయే ఐదేళ్లలో తాను చేయబోయే అభివృద్ధి ప్రజలకు 20 ఏళ్లపాటు మంచి జీవితాన్ని ఇస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తాగునీరు, కుళాయిలు, విద్యుత్ వైర్లు, డ్రైనేజీ సమస్యలు అన్ని పరిష్కస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు బాలు, చెన్నారెడ్డి, రాజ్యలక్ష్మి, విజయ లక్ష్మి, సురేష్, ఇంద్రజ, జనసేన నాయకులు శ్రీనివాసరెడ్డి తదితర ముఖ్య నాయకులు, బూత్ ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి ఆసరా




ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మార్చి 9 (శ్రీచక్ర) :**

వైసిపి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి ఆసరా అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ ఛైర్మన్ ఛాంబర్ లో ఆయన నియోజకవర్గ వ్యాప్తంగా 27 కుటుంబాలకు మంజూరైన 34,36,000 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు ఒకవైపు ఆరోగ్యశ్రీ పేరుతో ప్రయోజనం, ఆరోగ్యశ్రీ వర్తించని జబ్బులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద సహాయం చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సిద్ధమూర్తితో బాలినేని మంతనాలు

- సిద్ధమూర్తి సిద్ధం అయ్యేనా...?
- స్తబ్దుగా ఉండేనా...?



**పామూరు, మార్చి 9 (శ్రీచక్ర) :**

రాష్ట్ర మాజీ మంత్రి ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి సీనియర్ రాజకీయ నాయకులు సిద్ధ మూర్తి నారాయణరెడ్డి తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారిరువురు మధ్య పలు రాజకీయ విశ్లేషణలు కొనసాగినట్లు సిద్ధమూర్తి తెలిపారు. కనిగిరి నుంచి దద్దాల నారాయణ యాదవ్ గెలుపుకు సహకరించాలని బాలినేని కోరినట్లు సిద్ధమూర్తి తెలిపారు. సిద్ధం సభ తర్వాత ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తానని ఆయన అన్నారు.

# వేదవ్యాస విద్యార్థులు...విద్యా కుసుమాలు

- డిగ్రీ సమిస్టర్ ఫలితాల్లో ఆరు మందికి 10కి10
- విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ ఎల్.నాగేశ్వరరెడ్డి

**ప్రొద్దుటూరు, మార్చి 9(శ్రీచక్ర):**

పట్టణంలోని నెహ్రూరోడ్డులోని వేదవ్యాస డిగ్రీ కళాశాల విద్యార్థులు పరీక్షా ఫలితాల్లో మరో సారి సత్తా చాటారు. డిగ్రీ సెమిస్టర్ట్ ఫలితాల్లో ఆరు మంది విద్యార్థులు 10కి10 జీపీఏ సాధించి శభాష్ అనిపించారు. మొదటి సెమిస్టర్ బీఎస్‌సీ (కంప్యూటర్ సైన్స్) విభాగంలో బి.ప్రణీత, జి.గౌస్‌బీ, కె.ఆదిత్య వర్ధన్, ఎస్.సాజిద్ హుస్సేన్, వి.మన్విత రెడ్డి, కెఎస్ సాజిదా రెహమానిలు 10కి10 జీపీఏ సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ ఎల్.నాగేశ్వరరెడ్డి తెలిపారు. అలాగే బీకాం విభాగంలో సోనియా 9.5, మూడో సెమిస్టర్ ఎంపీసీఎస్ విభాగంలో ఎ.నాగసుష్మిత 9.51, ఎం. మీనా 9.32, ఎస్.చాంద్‌బీ 9.12, ఎంఎస్‌సీఎస్ విభాగంలో కె.అనూష 8.90, జి.జ్యోతి స్వరూప్ 8.84, బీకాం విభాగంలో ఎస్.అతిఫా భాను 8.83, కె. వినీత 8.64, ఐదో సెమిస్టర్ ఎంపీసీఎస్ విభాగంలో కె.మౌనిక 9.11, పి.లలిత9.04,ఎంఎస్‌సీఎస్ విభాగంలో బి.చంద్రిక 9.14, బి.శ్రీ దీక్షిత 8.74, బీకాం విభాగంలో సి. శ్రీదేవి 8.62, సి.ధరణి 8.50 జీపీఏ సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్ నాగేశ్వరరెడ్డి, కళాశాల అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రామలక్ష్మిరెడ్డి, నాగరాజు, అద్యాపకులు అభినందించారు. ఒక వైపు ఉద్యోగాలు, మరోవైపు ఫరీక్షల్లో ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా వేద్యవాస డిగ్రీ కళాశాల యాజమాన్యం ముందుకెళ్తుండటంతో విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



# ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

99 శాతం ముస్లింల మద్దతు వైసీపీకే





**ప్రొద్దుటూరు, మార్చి 9 (శ్రీచక్ర) :**

22వ వార్డు ముస్లిం సోదరులు 99 శాతం వైసీపీకే మద్దతు ఇస్తారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో శనివారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ ని తిరిగి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 22వ వార్డు లోని ప్రజలు అధికంగా ముస్లిం సోదరులే వున్నారని, వారిలో 90 శాతం మందికి జగనన్న పథకాలు అందాయని, వార్డులో జరిగిన అభివృద్ధి, స్థానిక నాయకత్వం అందుబాటులో ఉన్న తీరు, పొందిన లబ్ధి, జరిగిన సంక్షేమాన్ని చూసి ప్రతి ఒక్కరూ తిరిగి జగన్ ను గెలిపించేందుకు సిద్దంగా వున్నారని వివరించారు. 40 కోట్ల రూపాయల సంక్షేమం, 3 కోట్ల రూపాయల మేర అభివృద్ధి జరిగిందని తెలిపారు. ప్రొద్దుటూరులో 40 సంవత్సరంలో లేని అభివృద్ధిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృది చేశామని తెలిపారు.

**అధికార కాంక్ష కోసమే పొత్తులు..**

కేవలం అధికార కాంక్ష కోపమే టిడిపి, బీజేపీ, జనసేన పొత్తు పెట్టుకున్నాయని విమర్శించారు. ప్రజా మద్దతు వున్న జగన్ ను ఎంతమంది కలిసి వచ్చినా ఓడించలేరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వార్డ్ ఇంచార్జ్ హిదాయత్, పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, పద్మశాలీయ కార్పోరేషన్ ఛైర్మన్ జింకా విజయలక్ష్మి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిద్ధం సభకు సర్వత్రా తరలిరండి : గంటా రమణయ్య



**పామూరు, మార్చి 9 (శ్రీచక్ర) :**

నేడు మేదరమెట్ల హైవే వద్ద జరుగు సిద్ధం సభకు భారీగా తరలిరావాలని పామూరు మండల వైసీపీ నాయకులు గంటా రమణయ్య పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాల రూపకర్త జగనన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన మన అన్న జగనన్న నిర్వహిస్తున్న సిద్ధం సభ విజయవంతం చేసి కనిగిరి నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించి జగనన్నకు బహుమతిగా ఇద్దామని గంటా రమణయ్య పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరిగిన విధంగా సిద్ధం సభను విజయవంతం చేయడానికి జిల్లా ప్రజలు ఉవ్విళ్లూరుతున్నారని భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ,ప్రజలు, అభిమానులు, తరలి రావాలని గంటా రమణయ్య పిలుపునిచ్చారు.

## శనివారం సందర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ అన్నదానం



**ప్రొద్దుటూరు, మార్చి 9 (శ్రీచక్ర) :**

అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్నదానం పుణ్యకార్యం అని రాష్ట్ర బీసీ నాయకులు ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మన్ షూటింగ్ బాల్ కడప జిల్లా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ అన్నారు. శనివారం సందర్భంగా ఆయనఆధ్వర్యంలో స్థానిక అన్వర్ థియేటర్ సమీపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సేమియా పాయసం, అన్నం, పప్పు, పెరుగన్నం, ఊరగాయ, దాదాపు 800 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని ఆకలిగొన్నవారికి కడుపునిండా అన్నం పెట్టడం, భగవంతుని స్వరూపమని, ఒక్కపూటైనా ఆకలిగా ఉన్న పేదవానికి అందం పెడితే అది ఎంతో అదృష్టమని భావనతో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టామని వివరించారు. ఈ కార్యక్రమం తన శక్తికొలది కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం పట్టణ కోశాధికారి రామకృష్ణ రాజు, సీతంపల్లి రమణ, బంగి శివప్రసాద్, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, సోములవారిపల్లి చక్రవర్తి, గంగాధర్ యాదవ్, రామయ్య గౌడ్, నేలటూరు దస్తగిరి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మెడ బలిమి చందన, కొంజేటి సుభాషినిలను ఘనంగా సన్మానించిన సూర్య చంద్ర సేవా సంస్థ అధ్యక్షులు



**పామూరు, మార్చి 9 (శ్రీచక్ర) :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన పలువురు మహిళలను సూర్యచంద్ర సేవా సంస్థ అధ్యక్షులు కె సూర్య చంద్ర సేవా సంస్థ అధ్యక్షులు పామూరు మాజీ సర్పంచ్ డివి మనోహర్ పలువురు పట్టణ ప్రముఖులతో కలిసి సుమారు 70 మంది మహిళలను ఘనంగా సన్మానించారు. వారిలో మండల రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మెడబలిమి చందన, గత 30 సంవత్సరాలుగా పట్టణంలో రాజకీయంగా సామాజికంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కొంజేటి సుభాషిని లను వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న కూడా మహిళలకు పూర్తిస్థాయిలో రక్షణ లేదని, ప్రభుత్వాలు మహిళల రక్షణకై ప్రత్యేక చట్టాలు తేవాలని వారు సూచించారు. వారి సేవలను గుర్తించి సన్మానించి మెమొంటో లను అందజేసిన సూర్య చంద్ర సేవా సంస్థ అధ్యక్షులు డివి మనోహర్ కు వారు ధన్యవాదాలు తెలిపారు.


# శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఇర్రి కోటిరెడ్డి దంపతులు

పామూరు, మార్చి 9 (శ్రీచక్ర) :

మాజీ ఎంపీటీసీ, టిడిపి ఫోర్ మెన్ కమిటీ సభ్యులు కోటిరెడ్డి దంపతులు వరికుంటపాడు వద్ద పెండ్యాల సూర్యనారాయణ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ కోటిరెడ్డి దంపతులకు స్వామి వారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోకా వినోద్, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## వైసీపీ సీనియర్ కార్యకర్త బత్తి వెంకట్రాముడు తన పొలములో పాము కాటుకు గుర్రై మృతి



ఎర్రగొండపాలెం, మార్చి 9 (శ్రీచక్ర) :

ఎర్రగొండపాలెం మండలం చిన్నకొలుకుల గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ కార్యకర్త బత్తి వెంకటరాముడు తన పొలంలో పాము కాటుకు గుర్రై మృతి చెందారు. భౌతిక కాయాని జడ్పిటిసి విజయభాస్కర్ పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు కె చిన్న ఓబులరెడ్డి, నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జి నర్రెడ్డి వెంకటరెడ్డి ఎ యం సి వైస్ చైర్మన్ కొర్రపోలు జయరావు , పెద్ద కొలుకుల మాజీ సర్పంచి యక్కలి అప్పారావు కొలుకుల గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బరిగెల వెంకటరత్నం మల్లాది యల్లయ్య ,చిన్న కొలుకుల వైసీపీ నాయకులు బత్తి వెంకటనారాయణ కొమ్మిరిశేట్టి కిట్టయ్య, గన్న చెన్నయ్య బోగెం మల్లయ్య కలిసి సంతాపం తెలిపారు. వెంకటరాముడు కుటుంభ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు.

## జామియా మసీదులో కాకర్ల ప్రత్యేక ప్రార్థనలు



ఉదయగిరి వింజమూరు మార్చి 9 (శ్రీ చక్ర) :

వింజమూరు పట్టణంలోని వైశ్య బజార్లో ముస్లిం సోదరులు ప్రార్థనలు చేసే జామియా మసీదులో శుక్రవారం నాడు రాత్రి ముస్లిం సోదరులతో కలిసి ఉదయగిరి తెలుగుదేశం జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇమామ్ సాబ్, కాకర్ల సురేష్ చేత ప్రార్థనలు జరిపించారు. అల్లా ఆశీస్సులు ఎల్లవేళలా కాకర్ల సురేష్ ఉండాలని ఆశీర్వాదాలు అందించారు. అనంతరం ముస్లిం సోదరులను పరిచయం చేసుకున్నారు. వారికి అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మాచర్ల శ్రీను కోరిక మేరకు ఇస్త్రీ షాపు వద్దకు వెళ్లి బట్టలను ఐరన్ చేశారు. టిడిపి అధికారంలోనికి రాగానే రజకులకు అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం హయాంలో ఆదరణ కార్యక్రమం ద్వారా ఇస్త్రీ పెట్టెలను ఉచితంగా ఇచ్చారని తద్వారా జీవనోపాధి పొందుతున్నట్లు శ్రీను తెలిపారు. అనంతరం సిద్ధార్థ నగర్ కు చెందిన టిడిపి కార్యకర్త జ్యోతి పెంచలరావు ను పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని తెలిపారు. పాత బస్టాండ్ సెంటర్లో కాకర్ల అభిమానులు కలశాలం చేశారు. అందరికీ అభివాదం తెలుపుతూ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి కాకర్ల వెంకట్ షేక్ ఖాజావలి హాజరత్ నాయుడు ముస్లిం సోదరులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.



## సిద్ధం సభను జయప్రదం చేయండి



- కల్లూరి రామిరెడ్డి, యాదాల వెంకట సాయి కిరణ్ పువ్వాడి రాంబాబు

పామూరు, మార్చి 9 (శ్రీచక్ర) :

నేడు మేదరమెట్ల హైవే వద్ద జరుగు సిద్ధం సభకు భారీగా తరలిరావాలని పామూరు మండల వైసీపీ నాయకులు కల్లూరి రామిరెడ్డి, యదాల వెంకట సాయి కిరణ్, పువ్వాడి రాంబాబు, ఏఎంసి చైర్మన్ షేక్ చాంద్ భాష లు పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాల రూపకర్త జగనన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన మన అన్న జగనన్న నిర్వహిస్తున్న సిద్ధం సభ విజయవంతం చేసి కనిగిరి నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించి జగనన్నకు బహుమతిగా ఇద్దామని స్పష్టం చేశారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరిగిన విధంగా సిద్ధం సభను విజయవంతం చేయడానికి జిల్లా ప్రజలు ఉవ్విళ్లూరుతున్నారని భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ,ప్రజలు, అభిమానులు, తరలి రావాలని వారు పిలుపునిచ్చారు.

## ఘనంగా జరిగిన మూలే జన్మదిన వేడుకలు



పామూరు, మార్చి 9 (శ్రీచక్ర) :

వైసిపి యువ నాయకులు మూలే గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు పలువురు అభిమానులు మిత్రుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. ముందుగా మూలే కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ప్రత్యక్షంగా ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులకు, మిత్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## యూపిలో బిఎస్పీ ఒంటరి పోరు

లక్నో, మార్చి 9 (శ్రీచక్ర) :

లోక్‌సభ ఎన్నికల వేళ బీఎస్పీ చీఫ్ మాయవతి కీలక ప్రకటన చేశారు. రాబోయే ఎన్నికల్లో యూపీలో బీఎస్పీ పార్టీ ఒంటరిగానే బరిలోకి దిగుతుందని ప్రకటించారు. ప్రజలను తప్పుదోవ పట్టించుకునేందుకు కొందరు పుకార్లు పుట్టిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో కూటమి, థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తున్నామంటూ తప్పుడు ప్రచారం నడుస్తుందని ÷రైయ్యారు. వార్తలలో కూడా అదే వస్తుందని.. మీడియా తన విశ్వసనీయతను కోల్పోకూడదని సూచించారు. బహుజనుల ప్రయోజనాల దృష్ట్యా ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలని బీఎస్పీ నిర్ణయం తీసుకుందని మాయావతి తెలిపారు. యూపీలో బీజేపీకి ఎంతో బలం ఉందని. అందుకే ప్రత్యర్థి పార్టీలు ప్రజలను గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఈ ఎన్నికల్లో బీఎస్పీ ఒంటరిగానే బరిలోకి దిగాలని నిర్ణయం తీసుకుందని ఈ డెసిషన్ మారదని మాయావతి స్పష్టం చేశారు.

## మేము సిద్ధం మా ఊరు సిద్ధం సన్నాహక సమావేశం

- పాల్గొన్న ఎర్రగొండపాలెం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్





ఎర్రగొండపాలెం, మార్చి 9 (శ్రీచక్ర) :

త్రిపురాంతకం మండలంలోని ఎర్రగొండపాలెం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖరు మాట్లాడుతూ మార్చి 10వ తేది న కుల మతాలకతీతంగా బాపట్ల జిల్లా మెదరమెట్ల లో జరిగే సిద్ధం సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సిద్ధం సభను విజయవంతం చేసి వై నాట్ 175 అన్నది యావత్ రాష్ట్రానికి సంకేతం పంపాలని ఆయన కోరారు. ప్రతి చోట జరిగే సిద్ధం సభలు ఘనంగా విజయవంతం అయ్యాయని బాపట్ల జిల్లా మెదరమెట్ల లో జరిగే సిద్ధం సభను కూడా అదే తరహాలో విజయవంతం చేయాలని యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. వైసిపి అధినేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవల ప్రకటిస్తున్న హామీలతో వై నాట్ 175 పరిపూర్ణమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మన అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషికి అనుగుణంగా పార్టీ నాయకులు కార్యకర్తలు కులమతాలకు అతీతంగా అందరూ సమైక్యంగా పనిచేసి వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఘనవిజయానికి తోడ్పటూ అందించాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి పెట్టిన పథకాల గురించి ప్రతి మండలం ప్రతి గ్రామములో ప్రతి ఇంటికి తిరిగి వాలంటీరు ప్రజలకు తెలియజేయాలని యర్రగొండపాలెం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి మార్కెట్ యాడ్ చైర్మన్ సింగ పోలి రెడ్డి మాజీ ఎంపీపీ ఆళ ఆంజనేయ రెడ్డి సర్పంచులు ఎంపీటీసీలు బూతు కన్వీనర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## అధికార పార్టీని ముంచేస్తున్న సింగరాయకొండ టౌన్ అధ్యక్షుడు నేత

- సింగరాయకొండ మండలంలో ముస్లింలు రెండు వర్గాలకు చీలిక
- ఎస్ కే సలీం. అండ్ ఎస్ కే ఫటేల్
- పార్టీలోని ఉన్న వారికే కండవాలు వేపిస్తున్న మంత్రి కి టోకరా

కొండేపి, మార్చి 9 (శ్రీచక్ర) :

సింగరాయకొండ మాజీ ఎంపీటీసీ ఎస్.కె సలీం బాషా అధికార పార్టీ లో జెండాలు మోసిన వారిని వదిలేచి టౌన్ పార్టీ అధ్యక్షుడు ఇంచార్జ్ అయిన మంత్రి ఆదిమూలపు సురేష్ ని నిలువునా ముంచేస్తున్నారని మాజీ ఎంపిటిసి సభ్యుడు షేక్ సలీమ్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. వేలకు వేలు ఖర్చు పెడుతూ పార్టీ లోని ఉన్న వారికే పార్టీ లో చేరినట్లు కలరింగ్ ఇస్తున్నారని, దానితో నిజాలు ప్రజలకు అర్థమై రోజురోజుకీ పార్టీ పరిస్థితులు అథఃపాతలనికి పడిపోతున్నాయని ఆవేదన చెందారు. పార్టీ ని సర్వనాశనం కానివ్వటానికి కంకణం కట్టుకొన్నట్లుగా టౌన్ అధ్యక్షుడు తీరు ఉందని, జిల్లా పార్టీ లోని నేతలతో ప్రత్యేక సర్వే చేస్తే అసలు నిజాలు బయట పడతాయని మండల పార్టీ అధ్యక్షుడు తీరుని టౌన్ అధ్యక్షుడు తీరుని దుయ్యబట్టారు. పార్టీ గెలుపు కోసం కాకుండా వాళ్ల స్వలాభం కోసం పని చేస్తుంటే, పార్టీ వాళ్లే బుద్ధి చెప్తారని, మండిపడ్డారు. అధిష్టానం, ఇంచార్జ్ సురేష్ సింగరాయకొండ లో జరుగుతున్న తతంగం గ్రహించాలని,లేని పక్షంలో పార్టీ తగు మూల్యం చెల్లించబడుతుందని అలాగే ఇతర కులాలను కూడా కలుపుకొని పోకుండా వాళ్లే నాయకత్వం వహిస్తున్నారు ఈ విధంగా ఉంటే పార్టీ తీవ్రంగా నష్టం పోవటం ఖాయమని తెలిపారు.

## కస్తూర్బాలో ఘనంగా జరిగిన మహిళా దినోత్సవ వేడుకలు

- ప్రిన్సిపల్ సజనను సన్మానించిన ఉపాధ్యాయునులు

పామూరు, మార్చి 9 (శ్రీచక్ర) :

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీబీవీ ప్రిన్సిపాల్ కటకం సజనను కేజీబీవీ సిబ్బంది ఘనంగా సన్మానించారు.



## జనసేన బిజేపి పొత్తు చారిత్రకం..

● చంచల బాబు యాదవ్



**ఉదయగిరి, మార్చి 9 (శ్రీచక్ర) :**

రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఇక్కడ భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీలతో పొత్తు కలవటం చారిత్రక అంశమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నెబోయిన చంచల బాబు యాదవ్ అన్నారు. శనివారం నాడు నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలోని తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా అన్ని రంగాలలో వెనుకబడిపోయిన ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం,రాష్ట్రంలోని నిరుద్యోగ యువత భవిష్యత్తు కోసం, లక్షల ఎకరాల సాగు భూములు ఉన్నప్పటికీ నీటికి నోచుకోని రైతాంగం కోసం, రాష్ట్రానికి ఒక చిరునామాగా ఉండాల్సిన రాజధాని కోసం తెలుగుదేశం పార్టీ బిజెపితో జనసేనతో పొత్తు కుదుర్చుకోవాల్సి వచ్చిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పరిపాలనకు చరమగీతం పలకాల్సిందేనని మూడు పార్టీల పొత్తుతో వైయస్సార్సీపి పతనం కాక తప్పదని ఆయన అన్నారు. మద్యపానం పూర్తి గా నిషేధిస్తానని అధికారం రాగానే నాశరకం మద్యం అమ్మి సొమ్ము చేసుకుంటూ ఎంతో మంది మృతికి ప్రభుత్వమే కారణమైందని తెలిపారు. ఈ రాష్ట్రంలో జరిగిన మద్యం మరణాలన్నీ ప్రభుత్వ హత్యలు అని ఆయన అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి పరిపాలన పై విరక్తి చెంది ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారని అవినీతి అక్రమాలు చేసే వైసీపీ ప్రభుత్వానికి సమాధి కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. బిజెపి జనసేన పొత్తుతో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం తద్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎల్ సి రమణారెడ్డి, రవీంద్రబాబు,శంకర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, సుబ్బారెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి నారాయణ ను కలిసిన కాకర్ల




**నెల్లూరు/నెల్లూరు బ్యూరో, మార్చి 9 (శ్రీచక్ర) :**

ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ శనివారం నాడు నెల్లూరులో మాజీ మంత్రివర్యులు పొంగూరు నారాయణ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం వారి ఇరువురు మధ్య నియోజకవర్గ పరిస్థితుల పై పలు విషయాలు చర్చించారు. అనంతరం మాజీ మంత్రివర్యులు పొంగూరు నారాయణ ఎన్నికల్లో వ్యవహరించాల్సిన వ్యూహాలపై పలు సూచనలు సలహాలు అందజేశారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ సర్పంచ్ దంపతులు

**ఉదయగిరి/వరికుంటపాడు, మార్చి 9(శ్రీచక్ర) :**

వరికుంటపాడులో నూతనంగా నిర్మించిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న కాంచెరువు మాజీ సర్పంచ్ గుంటుపల్లి అనురాధ వెంగమ నాయుడు పాల్గొన్నారు. ఆలయ పూజారి వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజ చేసి వారికి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కాకర్లకు ఉదయగిరి లీగల్ సెల్ మద్దతు ప్రకటించింది





**ఉదయగిరి/వింజమూరు, మార్చి 9 (శ్రీచక్ర) :**

ఉదయగిరి నియోజకవర్గంలోని వింజమూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉదయగిరి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు సంధి రెడ్డి రామారావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల అడ్వకేట్స్ ఆయనకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు సంధి రెడ్డి రామారావు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ కు నియోజకవర్గ టిడిపి అడ్వకేట్స్ లీగల్ సెల్ తరఫున మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు. గత రెండేళ్లుగా నియోజకవర్గంలో కాకర్ల సురేష్ అనేక సేవా కార్యక్రమాలతో ప్రజలతో మమేకమై నియోజకవర్గంలోని ప్రజల కష్టాలు తెలుసుకున్నారని అన్నారు. యువకుడు విద్యావంతుడు సేవ చేయాలనే భావం కలిగిన వ్యక్తి అయినందున పార్టీ కార్యకర్తలకు వారి కష్టాలు అర్థం చేసుకొని నియోజకవర్గంలోని పార్టీ క్యాడర్ ను కాపాడటమే కాకుండా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేయాలనే తపన కలిగిన వ్యక్తి కాకర్ల సురేష్ అని కొనియాడారు. అటువంటి మంచి వ్యక్తి నేడు నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా రావడం ప్రజలు చేసుకున్న అదృష్టమని అన్నారు. నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఎటువంటి కష్టం వచ్చిన లీగల్ సెల్ తరఫున తాము ఎప్పుడు సిద్ధంగానే ఉన్నామని తెలిపారు. అంతేకాకుండా కాకర్ల సురేష్ గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేసి నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు. అంతేకాకుండా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి ఈ నెల 16వ తేదీన రాష్ట్ర లీగల్ సెల్ సమావేశం ఉందని దాంట్లో పాల్గొనాలని పిలుపు వచ్చిన నేపథ్యంలో నియోజకవర్గ లీగల్ సెల్ తరఫున పాల్గొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ షరీఫ్, కలిగిరి మండల మహిళా అధ్యక్షురాలు , లీగల్ సెల్ సభ్యులు మనోరమ, కే తిరుపతయ్య, అశోక్, జమీర్, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస కళ్యాణం.. కమనీయం..

● పట్టు వస్త్రాలు సమర్పించిన డిప్యూటీ సీఎం కొట్టు దంపతులు




**తాడేపల్లిగూడెం, మార్చి 09 (శ్రీచక్ర) :**

పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో జరుగుతున్న ధర్మ ప్రచార మహోత్సవంలో భాగంగా శనివారం రాత్రి తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా కనుల పండుగగా జరిగింది. స్వామివారు అమ్మవార్లు భక్తులకు కళ్యాణమూర్తులుగా దర్శనమిచ్చారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, సౌదని కుమారి దంపతులు స్వామివారికి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. వేలాదిమంది భక్తులు హాజరై శ్రీనివాస కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. మంత్రి కొట్టు సారధ్యంలో దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో ధార్మిక పరిషత్తు నిర్వహణలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణం మహోత్సవం జరిగింది. టిటిడి ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, తాళ్లపాక అన్నమాచార్యులు వంశస్థులు, టీటీడీ నుంచి వచ్చిన వేద పండితులు, అర్చక స్వాములు అత్యంత వైభవంగా శ్రీవారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ప్రఖ్యాత వేద పండితులు వేదాంతం రాజగోపాల చక్రవర్తి పర్యవేక్షించారు. మంత్రి కొట్టు దంపతులతో పాటు కొట్టు తాతాజీ, కొట్టు విశాల్, ఇంకా పలువురు కొట్టు కుటుంబీకులు పాల్గొన్నారు. సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, ద్వారకాతిరుమల దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ గంటి చిన్న సర్వేశ్వరరావు, బలుసులమ్మ గుడి దేవస్థానం చైర్మన్ కొట్టు అంజిబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు వట్టిప్రోలు రాము, గార్లపాటి వీరకుమార్, పెదప్రోలు వెంకట భాస్కరాచార్యులు, అప్పన రమేష్, నున్న శ్రీ రంగనాయకులు, గుంటుపల్లి రామస్వామి, తదితరులు పాల్గొన్నారు. శ్రీనివాస కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులందరికీ శ్రీవారి లడ్డుతో పాటు తిరుచానూరు పద్మావతి అమ్మవారి లడ్డు ప్రసాదాలను డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ అందజేశారు.



## జెట్టి గురునాధరావుకు అభినందనలు తెలిపిన వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు




**జీలుగుమిల్లి, మార్చి 09 (శ్రీచక్ర) :**

జీలుగుమిల్లి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి రాంబాబు ఆధ్వర్యంలో కొందరు వైఎస్సార్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి జెట్టి గురునాధరావు ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నీ వదిలి ప్రజలకి అన్ని పథకాలు అందించే ప్రజల కి చేరువగా ఉన్న పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అది గుర్తించి కాంగ్రెస్ పార్టీని వీడి అభివృద్ధి చూసి పార్టీ లో చేరిన సీనియర్ నాయకులు జెట్టి గురునాధరావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉప సర్పంచ్ లు కొప్పుల సత్యనారాయణ, బొంతు రవితేజ, సచివాలయం కన్వీనర్ బొంతు రామకృష్ణ, తలారి సతీష్, గుమ్మల్ల దుర్గారావు, పోనుగుమాటి సాయి బాబు, పొలుకొండ నరసింహ, గంధం పద్మారావు , మద్దాల సురేష్ ఇంకా తదిదరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో నీటి ఎద్దడి ఉందన్న అపోహలు

**కరీంనగర్, మార్చి9(శ్రీచక్ర):**

కరీంనగర్ లో నీటి ఎద్దడి ఉందని ఒక అపోహ సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వర్షాభావం వల్ల నీటిని పొదుపుగా వాడుకోవాలని చెబితే దానిని రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. 3 నెలల్లోనే తామేదో నీటిని మొత్తం తోడేసినట్టు చెప్పే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి ఫైర్ అయ్యారు. కరీంనగర్ ప్రజలకు ఎక్కడ కూడా నీటి కొరత రాకుండా చూసే బాధ్యత తమదని చెప్పారు. నీటిని పోదుపుగా వాడుకోవడం పొరపాటు కాదని ఇప్పుడు నీటిని పొదుపుగా వాడుకుంటే వర్షాలు కురిసే వరకు కూడా తాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని మంత్రి స్పష్టం చేశారు.వేసవి కాలం దృష్ట్యా తాగు, సాగు నీటికి నీటి ఎద్దడి రాకుండా ఉండడానికి రైతుల పంటలకు కూడా ఇబ్బందులు లేకుండా నీరు అధించాలని ఇప్పటికే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశామని తెలిపారు. మంత్రి ఉత్తమ్ సైతం సానుకూలంగా స్పందించారని తెలిపారు. తాగు నీటికి ఎక్కడ కూడా ఇబ్బందులు లేవని ఇప్పటికే శ్రీరాం సాగర్ నుండి 3 టీఎంసీల నీళ్ళు మిడ్ మానేరు కు చేరుకున్నాయని ప్రస్తుతం మిడ్ మనేరు లో 12 టీఎంసీల వాటర్ ఉన్నాయని పొన్నం తెలిపారు. లోవర్ మానేర్ లో ప్రస్తుతం 7.5 టీఎంసీల వాటర్ ఉన్నాయని చెప్పారు. మిడ్ మానెరు నుంచి ప్రస్తుతం సాగు నీరు కోసం నీటిని విడుదల చేస్తున్నామని ఏప్రిల్ 11 నుంచి మిడ్ మానరు నుండి లోవర్ మానేర్ కి తాగు నీటి కోసం 2 టీఎంసీల నీటి విడుదల ఉంటుందని తెలిపారు.

# రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు ఎన్నికల్లో ఏమి చేయాలి, ఏమి చేయకూడదు అన్న అంశాలపై పూర్తి స్పష్టత అవసరం

- ఎన్నికల ప్రవర్తన నియమావళిపై పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలి
- నియమావళిని ఉల్లంఘించరాదు
- జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ గాంధీ




**భీమవరం, మార్చి09(శ్రీచక) :**

రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిపై పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలని జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో సాధారణ ఎన్నికలు -2024 పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రవర్తన నియమావళి పరిధిలోకి వస్తారన్నారు.ఎన్నికల కమీషన్ ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వడం జరుగుతోందని, వాటిని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయడం జరుగుతుందని, సూచనలపై అవగాహన ఉండడం ఎంతో కీలకమన్నారు. ఏదైనా సందేహాలు ఉన్నా తమ దృష్టికి తీసుకువచ్చి నివృత్తి చేసుకోవాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు ఎన్నికల్లో ఏమి చేయాలి, ఏమి చేయకూడదు అన్న అంశాలపై పూర్తి స్పష్టత ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉల్లంఘించరాదన్నారు. ఎన్నికల్లో నామినేషన్ ప్రక్రియ చాలా ముఖ్యమైనదని, వీలైనంతవరకు ముందుగానే నామినేషన్ వేసుకునేలా అభ్యర్థులకు తెలియ జేయాలన్నారు. సంబంధిత ఆర్ఓ ముందుగానే చెక్ చేసుకుని ఏదైనా వివరాలు అవసరమైతే సమాచారం అందిస్తారన్నారు. రాజకీయ పార్టీలు కూడా ఎన్నికల కమీషన్ సూచనలు, ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన ఉన్నవారిని పోలింగ్ ఏజెంట్లుగా నియమించుకోవాలన్నారు. ఈవీఎం డెమోనిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టామని, జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఈ ప్రక్రియను చేపట్టడం జరిగిందని, ఈవీఎంలపై కూడా పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఈవీఎంలు, మాక్ పోల్, ప్రొసీజర్స్, పోల్ డే రోజు ఏం చేయాలి అనే దానిపై సందేహాలు లేకుండా పూర్తి స్పష్టతతో ఉండాలని పేర్కొన్నారు. ఎన్నికల కోసం సెంట్రలైజ్డ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని, సోషల్ మీడియా సెల్, మీడియా మానిటరింగ్ సెల్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి 95 లక్షల రూపాయలు, అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 40 లక్షల రూపాయలు అభ్యర్థులు వ్యయ ఖర్చు చేయాలని ఎన్నికల కమీషన్ సూచించడం జరిగిందని, అందుకు లోబడి అభ్యర్థుల వ్యయ ఖర్చు జరిగేలా చూడాలన్నారు. ర్యాలీలు, సమావేశాలు, పబ్లిక్ మీటింగ్స్, హోర్డింగ్స్, భోజనాలకు ఎంత ఖర్చవుతుంది అనేది రేట్ చార్ట్ ఫిక్స్ చేస్తారని, ఎన్నికల్లో వ్యయ ఖర్చు అనేది చాలా సెన్సిటివ్ పార్ట్ అని, ఏమైనా మిస్ అయినా నియమించిన టీమ్ ల దృష్టికి వెళ్తాయన్నారు. అభ్యర్థులకు ఫైనాన్షియల్ ఎక్స్పెండిచర్ మానిటరింగ్ చాలా ముఖ్యమైన దన్నారు. పోలింగుకు 48 గంటల ముందు చేయాల్సిన పనులపై, అన్ని రకాల అంశాలపై పూర్తిగా అవగాహన అవసరం అన్నారు. ఎలాంటి విమర్శలు గొడవలు రాకుండా చూసుకోవాలని, మద్యం, డబ్బు పంపిణీ జరగకుండా చూడాలన్నారు. పోస్టల్ బ్యాలెట్, సువిధ, సివిజల్ యాప్ ల గురించి, ఐటి అప్లికేషన్స్ పై పూర్తి అవగాహన ఉండాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలింగు రోజు ఓటు వేయడంపై ఓటర్లకు అవగాహన కల్పించాలని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలని చెప్పాలన్నారు. అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టులను బలోపేతం చేశామని, సీజర్స్ నమోదు చేస్తున్నామన్నారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచనలు అన్ని తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా రెవిన్యూ అధికారి బి.శివనారాయణ రెడ్డి, విశ్రాంతి ఆర్డీవో, మాస్టర్ ట్రైనర్ యం.చక్రపాణి, భీమవరం ఆర్డీవోలు కె.శ్రీనివాసులు రాజు, తాడేపల్లి గూడెం కె.చెన్నయ్య, జిల్లా శిక్షణ నోడల్ అధికారి కె.సి.హెచ్. అప్పారావు, ఆచంట నియోజక వర్గం ఆర్ఓ వి.స్వామి నాయుడు, తణుకు నియోజకవర్గం ఆర్ఓ జెడ్.వెంకటేశ్వర రావు, ఎలక్షన్స్ సుపర్డెంటు సి.హెచ్. దుర్గా ప్రసాదు, ఎలక్షన్స్ డిప్యూటీ తహశీల్దారు యం.సన్యాసి రావు, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు గూడూరి జగదీష్, కామన నాగేశ్వర రావు వైస్సార్సిపి, మరపట్ల శ్యాంబాబు, కొట్టి. నరసింహా మూర్తి(పండు) టిడిపి, బి. బలరామ్ సిపియం, అరేటి మృత్యుంజయ రావు సిపిఐ, వై.దేవేంద్ర ఫణికర్ జనసేన, గంజి మురాజ్జీ రాజు రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్), కొలుకులూరి అర్జునరావు కాంగ్రెసు, పి.నాగేశ్వరరావు బిజెపి, కాటూరి కరుణాకర్, గొట్టుముక్కల శివాజీ బీఎస్పీ, తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళలకు సత్కారాలు



**భీమవరం, మార్చి09(శ్రీచక) :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భీమవరం సిటిజన్స్ ఫో రం ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళలకు సత్కారాలు నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సిటిజన్స్ ఫోరం అధ్యక్షులు బొండా వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఉన్నమట్ల కరుణాకరరావు లు మాట్లాడుతూ మహిళలు ఎక్కడైతే గౌరవించబడతారో ఆ ప్రాంతాలు సుభిక్షంగా ఉంటాయని, ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు చేయూత అందించడం ద్వారా ఎన్నో కుటుంబాలు అభివృద్ధి చెంది దేశ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా భీమవరం లోని వివిధ రంగాల్లో సేవలందిస్తున్న జె .సుధారాణి, ఇమ్మడి రమ్య, పి పూర్ణ,జి . ఉమారాణి,జి . ఆదిలక్ష్మి, ఇందుకూరి శిరీషలను ఘనంగా సత్కరించామని అల్లు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటిజన్ ఫోరం నాయకులు డివిఎస్ చంద్రాజీ , మట్లపూడి సత్యనారాయణ, అరసవల్లి సుబ్రమణ్యం,ఎస్ కె బాబాజీ సాహెబ్, అలివేలు మంగతాయారు, నాచు శ్రీవల్లి, నరహరిశెట్టి రూప వాణి, బొండా హనుమంతరావు, సుంకర మాణిక్యాలరావు బోడపాటి పెద్దబాబులు పాల్గొన్నారు.

## జనసైనికులను సాదరంగా ఆహ్వానిస్తున్నాను

- రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



**భీమవరం, మార్చి09(శ్రీచక) :**

నియోజకవర్గంలో జన సైనికులను సాదరంగా ఆహ్వానిస్తున్నానని, రండి మనందరం కలిసి భీమవరం నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వీరవాసరం మండలం తోలేరు గ్రామ శివారు వెంకటాపురానికి చెందిన జన సైనికులు శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజవర్గ అభివృద్ధికి అందరం కలిసి పని చేద్దాం అన్నారు. జనసేన సైనికులు వైసీపీ పార్టీలో చేరడం తనకు ఆనందంగా ఉందన్నారు. పార్టీలో చేరిన వారిలో ప్రగడ గోపాలం, మైలవరపు నరసింహమూర్తి, ప్రగడ సూర్యనారాయణ, ప్రగడ ఏడుకొండలు, మైలవరపు దానయ్య, మైలవరపు శ్రీను, కోళ్ల పుల్లారావు, గొల్లకోటి ఆదినారాయణ, గంధం సాయి, ఈనే ఈశ్వరరావు, మైలవరపు చిన్న సత్యనారాయణ, పూసల యేసు, సింగం శెట్టి ప్రసాద్, దావాల శ్రీను, ప్రగడ వెంకట సత్యనారాయణ, కొప్పునీడి వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకులు మోటుపల్లి గంగాధర్ రావు, సొసైటీ మాజీ ప్రెసిడెంట్ చవ్వాకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారాల దరఖాస్తులకు స్వాగతం



**భీమవరం, మార్చి09(శ్రీచక) :**

ఏప్రియల్ 9న భీమేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని, క్రోధినామ సంవత్సర ఉగాది వేడుకలలో ఉగాది పురస్కారాల దరఖాస్తులకు ఆహ్వానం పలుకుతున్నామని కన్వీనర్ చెరుకువాడ రంగసాయి తెలిపారు. ఉగాది కవితలు, రచనల పోటీలు నిర్వహిస్తున్నామని, మార్చి 27 తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. హౌసింగ్ బోర్డు కాలనీలో ఉగాది వేడుకలపై సమావేశం నిర్వహించారు. కమిటీ అధ్యక్షులు కంతేటి వెంకటరాజు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో సేవాతత్పరులు, రచయితలు దీనికి అర్హులని, 2 పేజీలకు మించకుండా కవితలు బయోడేటాతో నరసయ్య అగ్రహారంలోని రంగసాయి నివాసంలో అందజేయాలని అన్నారు. ప్రజా ప్రతినిదులు, జిల్లా అధికారులకు ఉగాది పురస్కారాలు అందిస్తామని అన్నారు. సభ్యులు అరసవల్లి సుబ్రమణ్యం, కడలి వెంకటేశ్వరరావు, రాంప్రసాద్, శ్రీనివాస్ చార్యులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడులో కేంద్ర రక్షణ బలగాల కవాతు




**ప్రత్తిపాడు, మార్చి 9 (శ్రీచక్ర):**

రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు చర్యలతో పట్టణాలు, పల్లెల్లో మేమున్నాం అంటూ ప్రజలకు భరోసా ఇస్తూ కాకినాడ జిల్లా పోలీసులు ముందుకు సాగుతున్నారు.అందులో భాగంగా కేంద్ర బలగాలతో శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్తిపాడు సీఐ ఎం. శేఖర్ బాబు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ సూచనలతో ప్రత్తిపాడు నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో స్థానిక పోలీసు అధికారులు,పోలీసు సిబ్బంది కాకినాడ జిల్లాకు ఎన్నికల భద్రతా విధుల నిర్వహణకు వచ్చిన కేంద్ర రక్షణ బలగాలైన సీఆర్పిఎఫ్, సీఐఎస్ఎఫ్ బృందాలతో కలిసి సమస్యాత్మక గ్రామాలు,పట్టణాలలో రానున్న ఎన్నికలలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా భద్రత, పోలింగ్ కేంద్రాల ప్రాంతాలలో శాంతియుత వాతావరణ పరిస్థితులు కల్పించే ఉద్దేశ్యంతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నారని తెలిపారు.స్థానిక డివిజనల్ పోలీసు అధికారుల ఆధ్వర్యంలో ప్రత్తిపాడు ఎస్సై ఎం.పవన్ కుమార్,ఏలేశ్వరం ఎస్సై జి.సతీష్ కుమార్,అన్నవరం ఎస్సై వి.కిషోర్ కుమార్,కేంద్ర బలగాల అధికారులు,పోలీస్ సిబ్బంది ఈ కవాతులో పాల్గొని రానున్న ఎన్నికల విధుల కోసం తాము సిద్ధంగా ఉన్నామంటూ కవాతు ద్వారా చాటి చెప్పారు.

## ఓటుపై సంపూర్ణ అవగాహన అవసరం

- ఆర్టీసి రిటైర్డ్ ఎంప్లాయిస్




**భీమవరం, మార్చు 9(శ్రీచక్ర) :**

సుస్థిర పాలనకు నీతివంతమైన ఓటు మార్గదర్శకమని, రాజ్యాంగ బద్దంగా సంక్రమించిన ఓటును సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రజాస్వామ్య పరిరక్షణ పడుతుందని ఆర్టీసి రిటైర్డ్ ఎంప్లాయిస్ సంఘం అధ్యక్షులు ఎస్ ఎస్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కే నాగరాజు, జాయింట్ సెక్రటరీ అర్ డేవిడ్ రాజు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక రెవెన్యూ శాఖ అధ్వర్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యత వినియోగం అనే అంశంపై ఆర్టీసి రిటైర్డ్ ఎంప్లాయిస్ సంఘ సభ్యులచే ప్రచార భేరి, ప్రతిజ్ఞ కరపత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఓటును ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా వేసుకోవాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఓటర్ ప్రతిజ్ఞ నిర్వహించి గత రెండు నెలలుగా అన్ని చోట్ల అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తున్నామని, ఓటుకు సంపూర్ణ అవగాహన అవసరమని అన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు కే వరద రాజులు, వేగి చంద్రరావు, పెచ్చేటి సత్యనారయణ, పోలిశెట్టి విజయ్ కుమార్, కే రాజు, నిమ్మల రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని వ్యక్తికి చికిత్స అందేలా ఏర్పాట్లు

- ఆపదలో ఉన్న వారిని రక్షించండి
- అన్ బిన్ సువందగ్వల్ సంస్థ డైరెక్టర్ మోహన్ సాయి పిలుపు

**కోట,మార్చి 9 (శ్రీచక్ర) :**

మతిస్థిమితం లేని వ్యక్తి ని అన్ బిన్ సువందగ్వల్ అనే సంస్థ చేరదీసి ఇండియన్ మెంటల్ హెల్త్ లో అడ్మిట్ చేయబడింది.ఈ విషయంపై అన్ బిన్ సువందగ్వల్ సంస్థ డైరెక్టర్ మోహన్ సాయి మాట్లాడుతూ ఈ వ్యక్తి స్థిమితం లేకుండా సంచరిస్తూ ప్రజలని ఇబ్బందికి కృషి చేస్తూ,ప్రతి ఒక్కరిని భయభ్రాంతులకు గురి చేస్తున్న సేకరించి పోలీసుల సహకారంతో ప్రధమ చికిత్స అందించిన తర్వాత ఇండియన్ మెంటల్ హెల్త్ లో అడ్మిట్ చేసి చికిత్స అందేలా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా ఇలాంటి వ్యక్తులను చూసి, మనకు ఎలాంటి సంబంధం లేదు అని అనుకోకుండా మానవతా దృక్పథంతో కొద్దిపాటి సహాయంను చేయాలని కోరారు.ఈ నేపథ్యంలోనే తమ వంతు అన్ బిన్ సువందగ్వల్ అనే సంస్థ ద్వారా పోలీసుల సహకారంతో ఇలా చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అన్ బిన్ సువందగ్వల్ ఫౌండర్ శ్యామల కుమారన్,అన్ బిన్ సువందగ్వల్ డైరెక్టర్ మోహన్ సాయి,సంస్థ సభ్యులు కుమారన్, సురేష్, పూనమలై సబ్ ఇన్స్పెక్టర్ రవీంద్ర,భాస్కరన్, మనివనన్,ఆల్బర్ట్ లు పాల్గొన్నారు.



# బియన్ కండ్రిగలో జగనన్న నాలుగో విడత వై యస్ ఆర్ ఆసరా చెక్కులు పంపిణీ

- ఏయంసి చైర్మన్ ఉగ్గుమూడి సంధ్యా రాజశేఖర్ ఆధ్వర్యంలో జగన్ అన్న చిత్ర పటానికి పాలాభిషేకం
- బియన్ కండ్రిగ మండల ఇంచార్జ్ వేలూరు రాకేష్ అధ్యక్షతన వైయస్ఆర్ ఆసరా కార్యక్రమం

**బియన్ కండ్రిగ, మార్చి 08 (శ్రీచక్ర) :**

జగనన్న ప్రవేశపెట్టిన వై యస్ ఆర్ ఆసరా పథకం నాలుగో విడత చెక్కులను సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ ,తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి,సత్యవేడు జేసియస్ నియోజకవర్గ ఇంచార్జ్, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ వేలూరు రాకేష్ చేతుల మీదుగా ఏపిఎం ఇందిరా అధ్యక్షతన మహిళలకు శుక్రవారం చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 729 మహిళల గ్రూపులకు6.61 కోట్ల రూపాయలు మహిళా ఖాతాలలో జమ చేసినట్లు వారు తెలిపారు. దేశ అభివృద్ధి కోసం ఒకటి, రెండు కాదు ఏకంగా 100 పథకాలు ప్రవేశపెట్టిన ఏకైక ముఖ్యమంత్రి మన జగనన్న అని ఈ సందర్భంగా తెలియజేశారు. మన జగనన్న సింహం వలె ముందుకి వచ్చి అక్క చెల్లెమ్మల అండతో మరలా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే విధంగా మనందరం కృషి చేయాలి అని తెలిపారు. జగనన్న ప్రభుత్వం వస్తే రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర రాష్ట్రముగా ముందుకి తీసుకెళ్తారనిపేర్కొన్నారు. అనంతరం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళలు అని అలాంటి అక్క చెల్లెలు మన ప్రభుత్వం అత్యున్నత పదవులు కల్పించిందని, సంక్షేమ పథకాలలోనూ మహిళలను లబ్ధిదారులు చేశామని నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమాజ కుటుంబ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న ప్రతి అక్క చెల్లెమ్మలకు వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున వైయస్సార్ పార్టీ తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జగనన్న చిత్రపటానికి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జగన్ అన్న చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉగ్గుమూడి సంధ్యా రాజశేఖర్, వైయస్సార్సీపి మండల నాయకులు ఆరని విద్యానాథరెడ్డి,ఉగ్గుమూడి గురవయ్య,రవి రెడ్డి,సీనియర్ నాయకులు అభిమానులు, కార్యకర్తలు, వెలుగు సిబ్బంది, మండలంలోని డ్వాక్రా అక్క చెల్లెమ్మలు తదితరులు పాల్గొన్నారు.











# జగనన్న పాలనలో ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలు!

వైఎస్సార్ సీపీ ఇంచార్జి సూర్యప్రకాష్






**రామచంద్రపురం, మార్చి09(శ్రీచక) :**

దేశంలో ఎక్కడా లేని విదంగా రాష్ట్రంలో జగనన్న పాలన ద్వరా ప్రతీ ఇంటికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందజేయడం జరుగుతోందని రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇంచార్జి పిల్లి సూర్య ప్రకాష్ అన్నారు. ఈమేరకు శనివారం రామచంద్రపురం పట్టణం 9వ వార్డు జల్లిపేట శాంతినగర్ లో 'గడపగడపకు మన ప్రభుత్వం'లో భాగంగా సూర్యప్రకాష్ పర్యటించారు .ఈసందర్భంగా సూర్య ప్రకాష్ స్థానిక వార్డు జల్లిపేటలో ఎస్సీ కమ్యూనిటీ హాలు సమస్య వివిధ స్థానిక ప్రజల సమస్యల మీద ఆయన చర్చించి పరిష్కారం అయ్యే విధంగా అధికారులతో మాట్లాడారు. అనంతరం శాంతినగర్ లో ఎంపీ నిధులతో నూతనంగా డ్రైయిన్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు చేస్తున్న అభివృద్ధి పథకాలు గురించి ప్రజలకి వివరిస్తూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని , రానున్న ఎన్నికల్లో మళ్లీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని ఈసందర్భంగా ఆయన కోరారు. 1 వ తారీకున ఆరు గంటలకే పెన్షన్ అందిస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కోట కనకదుర్గా రావు శ్రీ కన్య, పట్టణ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి ,పట్టణ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్ , వివిధ వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, వార్డు నాయకులు వైస్ చైర్ పర్సన్ చింతపల్లి నాగేశ్వరరావు , జుత్తుక గుడంబాష , టేకు మోడీ శ్రీనివాస్ , పితాని నరసింహారాజు , చెల్లా శ్రీహరి , మొగ్ర రాహుల్ , రాయుడు గోపి , అత్తిలి సత్తిబాబు, నియోజకవర్గ నాయకులు, వాలంటీర్స్, గృహ సారధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకున్న వినుకొండ సుబ్రహ్మణ్యం



**గూడూరు, మార్చి 09 (శ్రీచక్ర):**

గూడూరు 2వ పట్టణ వాస్తవ్యుడు వినుకొండ సుబ్రహ్మణ్యం కి జాతీయ సంగీత నాటక అకాడమీ అవార్డు 2022 కి సంవత్సరానికి కర్ణాటక వాయిద్య సంగీతం- డోలు అవార్డును ప్రకటించడం జరిగింది. ఈ సంగీత నాటక అకాడమీ అవార్డును భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగ మార్చి 6వ తేదీన ఢిల్లీలోతీసుకోవడం జరిగింది. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గూడూరు వాసి వినుకొండ సుబ్రహ్మణ్యం శాలువా తో సత్కరించి, అభినందనలు తెలియజేశారు. రాష్ట్రపతి అవార్డు తీసుకున్న సందర్భంగా తీసుకున్న, ఈరోజు తిరుపతి జిల్లా గూడూరు2 పట్టణంలోని, వినుకొండ సుబ్రహ్మణ్యం నివాసంలో, తిరుపతి జిల్లా టిడిపి నాయకులు బిల్లు చెంచురామయ్య యాదవ్, నాలి మధుసూదన్ యాదవ్ శాలువాతో సత్కరించి, పూల బొకే అందజేసి అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు ముమ్మడి వెంకటేశ్వర్లు, నాలి మధుసూదన్ యాదవ్, మేక శివ కుమార్ యాదవ్ పాల్గొనడం జరిగింది.

# నేను సిద్ధం - మా బూతు సిద్ధం

- జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సీఎం కావడం తథ్యం
- వైసీపీ మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి వెల్లడి




**కోట, మార్చి 9 (శ్రీచక్ర) :**

జగనన్నను మళ్ళీ సీఎం చేయడానికి నేను సిద్ధం మా బూత్ సిద్ధమని కోట మండలం వైసీపీ మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి అన్నారు.ఈ సందర్బంగా కోట మండలంలో వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో మొట్టమొదటిగా నేను సిద్ధం మా బూత్ సిద్ధం అనే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ నేపథ్యంలో బూత్ స్థాయిలో తమ ఏజెంట్లు, కార్యకర్తలంత సిద్ధంగా ఉన్నామని ప్రతిజ్ఞ చేస్తున్నారు.ప్రతి ఓటరు కు చైతన్యం కలిగిఉండేలా, రాష్ట్ర ప్రభుత్వం అందించే అనేక సంక్షేమ పథకాలు గూర్చి అవగాహన కల్పిస్తున్నారు. అంతేకాకుండా నేను సిద్ధం నా బూత్ సిద్ధం కరపత్రాలను అందజేశారు. మండలానికి చెందిన పోలింగ్ బూత్ ఏజెంట్లు,ముఖ్య నాయకులుతో మండల కన్వీనర్ సంపత్ కుమార్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.అదేవిధంగా ఎన్నికల్లో బూత్ స్థాయిలో ఏజెంట్లు చాలా ప్రధాన పాత్ర పోషిస్తారని మండల కన్వీనర్ సంపత్ కుమార్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి,కొత్తపట్నం ఉపసర్పంచ్ ఉప్పల.ప్రసాద్ గౌడ్,కోట బిట్ 2 షేక్.మొభీన్ బాష,సచివాలయం సిబ్బంది,పోలింగ్ బూత్ ఏజెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

# నెలబల్లి రెట్టపల్లిలో జనసైనికుల రక్తదానం

- 50 మంది జనసేనలో చేరిక

**గూడూరు రూరల్. మార్చి 09 (శ్రీచక్ర) :**





చిల్లకూరు మండలం నెలబల్లి రెట్టపల్లి గ్రామంలో రామ్ చరణ్ జన్మదితోత్సవాన్ని పురస్కరించుకుని చిరంజీవి యువత నియోజకవర్గ అధ్యక్షులు, జనసేన నాయకులు నయీమ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అలాగే గ్రామంలోని 50 మంది యువకులు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జన సైనికుడు నయీమ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్న ఎన్నికలలో టీడీపీ-జనసేన విజయం సాధిస్తాయన్నారు. రామ్ చరణ్ జన్మదిన వేడుకలలో భాగంగా ప్రతి రోజూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, వీర మహిళ చామండి రాధమ్మ, నెల్లూరు జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి అరవ రాజేష్, వెంకటగిరి జనసేన పార్టీ పట్టణాధ్యక్షులు రామారావు, అనిల్ కుమార్, వెంకటగిరి జనసేన పట్టణ ఉపాధ్యక్షులు, చిరంజీవి యువత అధ్యక్షులు, కోన రవిశంకర్, గూడూరు నియోజవర్గ పవన్ కళ్యాణ్ యువత అధ్యక్షుడు ప్రసన్నకుమార్ యువత వైస్ ప్రెసిడెంట్ విజయ్, గూడూరు పవన్ కళ్యాణ్ యువత టౌన్ అధ్యక్షుడు పవన్ కుమార్, జాయింట్ సెక్రెటరీ హరి కుమార్, సాయి ధరంతేజ్ ఆభిమాన సంఘం అధ్యక్షుడు సునీల్, రమేష్, పెంచలయ్య, చిన్న, కృష్ణ, హసన్, శివ, హరి తదితరులు పాల్గొన్నారు.

# నోటికి వచ్చిన కారు కూతలు కూస్తే మేమేంటో చూపిస్తాం మేరిగ మురళీ చక్రాల ఉషా



**గూడూరు, మార్చి 09 (శ్రీచక్ర) :**

గూడూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో, టిడిపి తిరుపతి జిల్లా మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉష ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. చక్రాల ఉష మాట్లాడుతూ,మా సునీల్ అన్న ని, టీడీపీ లో ఉండే మహిళలను అసభ్యకరంగా చెలికత్తులుగా మాట్లాడతావా వైసిపి గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మెరుగు మురళిధర్ అంటూ ఘాటుగా వ్యాఖ్యలు చేసిన తెలుగు మహిళా తిరుపతి జిల్లా అధ్యక్షురాలు చక్రాల ఉష. మహిళలంటే కొంచెం కూడా గౌరవం లేదా మేరీగ మురళీధర్ మా సునీల్ అన్నను కానీ, టిడిపి మహిళలను కానీ కించపరుస్తూ వ్యాఖ్యలు చేసే మాత్రం సహించేది లేదు అని హెచ్చరిస్తున్నామన్నారు. సునీల్ కుమార్ ప్రజాక్షేత్రంలోకి వచ్చినప్పటి నుంచి గూడూరు పట్టణంలోని గూడూరు నియోజకవర్గంలోని ప్రతి ఇంట్లోని వాళ్ళు తమ ఇంటి బిడ్డగా గుండెల్లోపెట్టుకున్నారన్నారు.పార్టీలో పని చేసే ప్రతి మహిళను తన అక్క చెల్లెళ్లు లాగా భావించి గౌరవించే వ్యక్తి సునీల్ కుమార్ అనితెలియజేశారు. కానీ నువ్వేమో మమ్మల్ని మహిళలను అని కూడా చూడకుండా చెలికత్తెలుగా అభివర్ణిస్తావా ఇదేనా నీకు ఆడబిడ్డలు అంటే గౌరవం అని మేరిగ మురళీధర్, మీరు బహిరంగంగా మహిళలకు క్షమాపణ చెప్పాలని, మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని తెలియజేశారు. అయినా మీదేం తప్పు లేదులే కానీ, అసెంబ్లీ సాక్షిగా మీ వైసీపీ ఎమ్మెల్యేలు టిడిపి నాయకుల కుటుంబ సభ్యుల గురించి అసభ్యకరంగా మాట్లాడితే అసెంబ్లీలో ఉన్న ముఖ్యమంత్రి ఆ రోజే ఆ ఎమ్మెల్యేలను ఇది మంచి పద్ధతి కాదని చెప్పి ఉంటే, ఈరోజు గూడూరులో మీరు టిడిపి మహిళల గురించి మాట్లాడేవారు కాదు. అందుకే అన్నారు యధా రాజా తథా ప్రజా అని. మీ వైసీపీ ముఖ్యమంత్రి అలాగే ఉన్నారు మీరు కూడా అలాగే ఉన్నారన్నారు. గూడూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన మీరు టిడిపి మహిళల గురించి అసభ్యకరంగా వ్యాఖ్యలు చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని, మీ ఇంటికొచ్చి దానికి సమాధానం రాబట్టగలిగే సత్తా టిడిపి తెలుగు మహిళలకు ఉందని, తెలుగు మహిళలకు క్షమాపణ చెప్పాలని, అలా క్షమాపణ చెప్పని పక్షంలో మహిళలు మీకు గట్టిగా రాబోయే ఎన్నికలలో సమాధానం చెబుతారని చక్రాల ఉష తెలియజేశారు. తెలుగు మహిళా జిల్లా నాయకులు మట్టం శ్రావణి రెడ్డి, గుండాల లీలావతి మాట్లాడుతూ, ఎమ్మెల్సీ మేరిగమురళీధర్ నీకు మహిళలంటే గౌరవం ఉందా? మీ ఇంట్లో కూడా మహిళలు ఉన్నారు.వారిని కూడా ఇలాగే అసభ్యకరంగామాట్లాడతావా? తెలుగు మహిళలంటే అంత చులకనా నీకు ఇంకోసారి తెలుగు మహిళలగురించి,గూడూరునియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ గురించి తక్కువ చేసి మాట్లాడితే సహించేది లేదని, మేము కూడా గట్టిగానే సమాధానం చెబుతామనిహెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు గుండాల భారతి, నెల్లటూరు సుప్రజ, తెలుగు మహిళలు పాల్గొన్నారు.